
బండి సంజయ్ సైకో జోకర్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


చంద్రబాబు మోసాలకు అద్దంపట్టే బడ్జెట్: కాకాణి

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 361 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 16-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## రెవెన్యూ లోటు తగ్గడం శుభపరిణామం



❖రాష్ట్ర బడ్జెట్ 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి పునాది వేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు.

❖అసెంబ్లీలో రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ బడ్జెట్‌పై మాధవ్ స్పందించారు.

రాష్ట్ర బడ్జెట్ 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి పునాది వేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు...

# నా పని నేను చేస్తున్నా

సంత్ సేవాలాల్‌కు నివాళులర్పించిన సీఎం చంద్రబాబు..

**తలసేమియా చిన్నారులకు నిరంతర సేవలు**

**పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నాం**

లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది

ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడి

లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నానంటూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.


అమరావతిలో నిన్న నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామని, వారి పనిపై సర్వేలు నిర్వహించి వ్యక్తిగత నివేదికలను సీల్డ్ కవర్లలో అందజేస్తున్నామని వెల్లడించారు.

ఈ నివేదికలు వారికి అద్దం పట్టినట్టుగా ఉంటాయని, లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

తొమ్మిది ముఖ్య అంశాలపై అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1995 -96 మాదిరిగానే నిక్కచ్చిగా వ్యవహరిస్తానని పేర్కొన్న చంద్రబాబు ..


సీల్డ్ కవర్లలో ఇచ్చే నివేదికల ద్వారా ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలను స్పష్టంగా తెలియజేస్తున్నామని, మార్పు రాకపోతే నష్టం వాళ్లకేనని హెచ్చరించారు.



**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, అధికారం అంటే పేదల సేవ అని భావించిన నాయకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను, సేవలను కొనసాగించేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం సాగుతోందని పేర్కొన్నారు.**

లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నానంటూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిన్న నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, మిగతా 2లో

## 'బాబుకు రైతులంటే చిన్నచూపు.. మరోసారి తేలిపోయింది'



▶▶చంద్రబాబుది రైతులను విస్మరించిన బడ్జెట్.. రైతు, రైతు కూలీల ప్రస్తావనే లేని వ్యవసాయ బడ్జెట్‌ని చూస్తున్నాం..

▶▶చంద్రబాబుకు రైతులంటే చిన్నచూపని మరోసారి తేలిపోయిందని.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు.

చంద్రబాబుది రైతులను విస్మరించిన బడ్జెట్.. రైతు, రైతు కూలీల ప్రస్తావనే లేని వ్యవసాయ బడ్జెట్‌ని చూస్తున్నాం.. చంద్రబాబుకు రైతులంటే చిన్నచూపని మరోసారి తేలిపోయిందని.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. మిగతా 2లో

## గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నాను

ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు.



ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. మిగతా 2లో

## "పెంచుతోంది పొట్టను మాత్రమే.. సైన్యాన్ని కాదు"

సైన్యాన్ని పెంచాల్సింది పోయి..

హంగేరీ వైఖరిపై ఉక్రెయిన్ గుర్రు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడిగా మిగతా 2లో

## బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

బంగ్లాదేశ్‌లో కొలువుదీరనున్న బీఎన్‌పీ నూతన ప్రభుత్వం

ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం పంపనున్న బీఎన్‌పీ



బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. తారిఖ్ రెహమాన్ నేతృత్వంలో మిగతా 2లో

## రాష్ట్రంలో రైతులు మద్దతు ధర లేక అవస్థలు పడుతున్నారు.



❊ఇది మోసపూరిత బడ్జెట్: మల్లాది విష్ణు

❊రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తుంటే ప్రజలకు నిరాశ, నిస్పృహ కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు.

❊"ఈ బడ్జెట్ మోసపూరిత బడ్జెట్.. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ. వ్యవసాయ రంగానికి ఊతం ఇచ్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు.

❊గత ఏడాది కాలంలో రాష్ట్రంలో రైతులు మద్దతు ధర లేక అవస్థలు పడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తుంటే ప్రజలకు నిరాశ, నిస్పృహ మిగతా 2లో

## పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై

# తొలి అడుగు పడింది

**ఆలయాల పవిత్రతను కాపాడుతున్నాం: పవన్ కల్యాణ్**

**శివరాత్రి పర్వదినాన జనసేనకు శుభారంభం**

**పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్**

**పార్టీ కోసం శ్రమించే వారే తమకు ముఖ్యం**

**తొలి నాళ్లను గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేది**

చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటే మొలక వేస్తుంది

మహా శివరాత్రి పర్వదినాన పరమేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలంతా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను. శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం, శ్రీకాళహస్తి వాయులింగ క్షేత్రంతోపాటు పంచారామ క్షేత్రాలతో అలరారుతున్న పుణ్యభూమి మనది అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి క్షేత్ర పవిత్రతను కాపాడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 ప్రముఖ శైవ క్షేత్రాల్లో ప్రభుత్వం అధికారికంగా శివరాత్రి వేడుకలు నిర్వహిస్తుండడమే అందుకు నిదర్శనమని అన్నారు.

ఈ శివరాత్రికి రెండు రోజుల ముందు శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మించి ప్రారంభించాం.

కోటప్పకొండ భక్తుల గిరి ప్రదక్షిణ మార్గంలో రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నా, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం.



**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నా, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం.**

మహా శివరాత్రి పర్వదినాన పరమేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలంతా సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతున్నాను. శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం, శ్రీకాళహస్తి వాయులింగ క్షేత్రంతోపాటు పంచారామ క్షేత్రాలతో అలరారుతున్న పుణ్యభూమి మనది అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి క్షేత్ర పవిత్రతను కాపాడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 41 ప్రముఖ శైవ క్షేత్రాల్లో ప్రభుత్వం అధికారికంగా శివరాత్రి వేడుకలు నిర్వహిస్తుండడమే అందుకు నిదర్శనమని అన్నారు.ఈ శివరాత్రికి రెండు రోజుల ముందు మిగతా 2లో

## ఇలా ఇచ్చి.. అలా లాగేశారు!



⌘మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల విషయంలో కేంద్రం దోబూచులాడుతోంది.

⌘రాష్ట్రానికి రూ.480 కోట్ల మెటీరియల్ నిధులు విడుదల చేస్తూ జనవరి 27న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

⌘అంతలోనే పొరపాటున ఉత్తర్వులు ఇచ్చామని, మెటీరియల్ నిధులు మీకు ఇప్పుడే ఇవ్వడం కుదరదని చెబుతూ ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల విషయంలో కేంద్రం దోబూచులాడుతోంది. మిగతా 2లో

## వలిని వేధిస్తున్నప్పుడు భరించాల్సివచ్చినందుకు

# చాలా బాధపడుతున్నాను

**ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా, నమ్మకం: మంత్రి లోకేశ్**

వలిని కలుస్తా.. కోవా బన్ తింటా.. నారాలోకేష్ కీలక వ్యాఖ్యలు

మేడారం జాతరలో కర్నూలు చిరు వ్యాపారికి వేధింపులు

'ఫుడ్ జిహాద్' ఆరోపణలతో వేధింపులకు పాల్పడిన యూట్యూబర్లు

ఘటనపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్

బాధితుడు వలీకి క్షమాపణ చెబుతూ ట్వీట్

త్వరలోనే వలీని కలుస్తానని, కోవా బన్ తింటానని హామీ



ఇటీవల జరిగిన మేడారం జాతరలో మీడియా పేరు చెప్పుకుని ఓ వ్యక్తి కోవా బన్ అమ్మే చిరు వ్యాపారి వలిని ఇబ్బందిపెట్టిన సంగతి తెలిసిందే.కోవా బన్ ఎక్స్ పైరీ డేట్ చూపించాలని, చెట్టుకు కట్టేస్తామని వలిపై బెదిరింపులకు పాల్పడ్డాడు. మరికొందరితో కలిసి మిగతా 2లో

## నిత్యం అబద్ధాలేనా?



రాహుల్ గాంధీపై అమిత్ షా ధ్వజం

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

నిత్యం అబద్ధాలు చెప్పడం అనే కొత్త సంప్రదాయాన్ని రాహుల్ ప్రారంభించాడని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డారు.

గొంతు చించుకొని గట్టిగా అబద్ధం చెప్పడం, దాన్ని పునరావృతం చేయడం, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలని చూడడం రాహుల్ విధానంగా మారిపోయిందని విమర్శించారు.

కారైకల్: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై మిగతా 2లో

## "బంజారా ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు

**ప్రజలందరిపై పరమశివుడి అనుగ్రహం ఉండాలి**

సేవాలాల్ మహారాజ్‌కి వైఎస్ జగన్ నివాళి

ఐలాపురం వెంకయ్య మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సేవాలాల్ మహారాజ్‌కి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.

సమాజ సేవే ఉన్నతమైన ధర్మమని చాటి చెప్పిన ఆ మహనీయుడి ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయం.



సేవాలాల్ మహారాజ్‌కి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "బంజారా ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. మిగతా 2లో

## గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నాను

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన, ఏలియన్స్‌ను ఏరియా 51లో అమెరికా నిర్బంధించిందనే విమర్శలను ఖండించారు.ఆ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదని అన్నారు. దీనిని నిరూపించడానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. దశాబ్దం క్రితం యూఎస్ ఎయిర్ ఫోర్స్ రీపర్ డ్రోన్లు సేకరించిన రాడార్ రికార్డింగ్‌లలో మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రాంతాలపై అసాధారణ జీవుల ఉనికి కనిపించిందని పలు నివేదికలు సూచిస్తున్నాయి.దీనిపై కూడా ఒబామా స్పందించారు. గ్రహాంతర వాసుల ఉనికికి సంబంధించిన పలు రికార్డులు అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్నట్లు తాను అధికారంలో ఉన్న సమయంలో కూడా సమాచారం లేదని అన్నారు. అమెరికాలోని నెవాడలో ఉన్న 'ఏరియా 51' అత్యంత రహస్య ప్రాంతం. ఇక్కడ అమెరికా సైన్యం, శాస్త్రవేత్తలు, ఆయుధాలు సహా పలు రకాల సాంకేతికతలను పరీక్షిస్తారు. సైనిక శిక్షణ కూడా ఇస్తారు. ఈ స్థావరాన్ని 1955లలో ఏర్పాటు చేశారు. నెవాడ ప్రాంతంలో 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో 'ఏరియా 51' ఉంది.

## "పెంచుతోంది పొట్టను మాత్రమే.. సైన్యాన్ని కాదు"

పేరొందిన హంగేరీ ప్రధాని విక్టర్ ఓర్బన్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓర్బన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతూ.. ఆయన్ను వ్యక్తిగతంగా దూషించడం ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా హంగేరి ప్రధాని సైన్యాన్ని పెంచడానికి బదులుగా పొట్టను మాత్రమే పెంచుతున్నారన్నారు.ఐరోపా దేశాల రక్షణను పణంగా పెట్టి ఓర్బన్ తన దేశీయ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని జెలెన్స్కీ ధ్వజమెత్తారు. "ఒకవైపు ఉక్రెయిన్ ప్రాణాలొడ్డి రష్యాను అడ్డుకుంటుంటే.. పొరుగున ఉన్న హంగేరీ మాత్రం సహాయం చేయడానికి నిరాకరిస్తోంది. విక్టర్ ఓర్బన్ తన దేశ సైనిక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సింది పోయి.. తన పొట్టను పెంచుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. రష్యా ట్యాంకులు మళ్లీ బుడాపెస్ట్ వీధుల్లోకి రాకుండా ఉండాలంటే ఐరోపా దేశాలన్నీ ఐక్యంగా ఉండాలని.. కానీ ఓర్బన్ మాత్రం పుతిన్ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

కొలువుదీరనున్న ఈ ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని బీఎన్‌పీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఆదివారం సంకేతాలు ఇచ్చాయి.భారత్‌తో నిర్మాణాత్మక సంబంధాలను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీఎన్‌పీ స్పష్టం చేసింది. "పరస్పర గౌరవం, ఒకరి ఆందోళనలను మరొకరు అర్థం చేసుకుంటూ, ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటాం" అని బీఎన్‌పీ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోదీతో పాటు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర సార్క్ దేశాధినేతలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నట్లు సీనియర్ నేతలు తెలిపారు. 2014లో ప్రధాని మోదీ ప్రమాణస్వీకారం తర్వాత మళ్లీ ఈ స్థాయిలో సార్క్ నేతలు ఒకచోట చేరడం ఇదే అవుతుంది.ఈనెల 17న కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయనుండగా, అదే రోజున కొత్త కేబినెట్ కూడా కొలువుదీరే అవకాశం ఉంది. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యమని, దానిని దృష్టిలో ఉంచుకొనే విదేశాంగ విధానం ఉంటుందని బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ఇప్పటికే స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ చొరవతో ప్రారంభమైన సార్క్‌ను పునరుద్ధరించాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ, క్షీణించిన శాంతిభద్రతల మధ్య తాము ప్రయాణం మొదలుపెట్టబోతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో రైతులు మద్దతు ధర లేక అవస్థలు పడుతున్నారు.

కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "ఈ బడ్జెట్ మోసపూరిత బడ్జెట్.. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ. వ్యవసాయ రంగానికి ఊతం ఇచ్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో రైతులు మద్దతు ధర లేక అవస్థలు పడుతున్నారు. రైతుల ఆత్మహత్యలు తగ్గాయని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పదుల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కౌలు రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.నాడు-నేడు స్కీమ్‌ను సమాధి చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. ఆరోగ్యశ్రీ ఉంటే వైఎస్సార్, జగన్‌కు పేరొస్తుందని భయం. ఆరోగ్యశ్రీని రద్దు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రవేశపెట్టారు. ఈ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.

## ఇలా ఇచ్చి.. అలా లాగేశారు!

రాష్ట్రానికి రూ.480 కోట్ల మెటీరియల్ నిధులు విడుదల చేస్తూ జనవరి 27న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అంతలోనే పొరపాటున ఉత్తర్వులు ఇచ్చామని, మెటీరియల్ నిధులు మీకు ఇప్పుడే ఇవ్వడం కుదరదని చెబుతూ ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగో విడత మొదటి భాగంగా రూ.480 కోట్లు, పాత బకాయిలు మరో రూ.75 కోట్లు కలిపి సుమారు రూ.556 కోట్లు స్పర్శ అకౌంట్ ద్వారా విడుదల చేస్తూ జనవరి 27న ఆదేశాలిచ్చింది. ఈ ఉత్తర్వులను ఎన్ఆర్ఈజీఏ వెబ్‌సైట్‌లో కూడా పెట్టారు. ఈ నిధులకు రాష్ట్ర వాటా కూడా కలిపి మొత్తం రూ.740 కోట్లు చెల్లింపులు చేసే అవకాశం ఉంది.

## రెవెన్యూ లోటు తగ్గడం శుభపరిణామం

మాధవ్ అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ బడ్జెట్‌పై మాధవ్ స్పందించారు. రాష్ట్రంలో 1.86 శాతానికి రెవెన్యూ లోటును పరిమితం చేశారని, ఇది ఆర్థిక క్రమ శిక్షణకు నిదర్శనమని ఆయన కొనియాడారు. అంతేకాదు 3.32 లక్షల కోట్ల బడ్జెట్ అంటే సాహసోపేతమైన నిర్ణయమని చెప్పారు. ఈ బడ్జెట్‌ను సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టిని దృష్టిలో ఉంచుకొని రూపొందించారని మాధవ్ తెలిపారు. 'బడ్జెట్‌లో వ్యయం పెరిగినప్పటికీ రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గడం కూటమి ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణకు ప్రతిబింబం. బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిచ్చారు. రాష్ట్రానికి ప్రధాని మోదీ అందిస్తోన్న మద్దతు, కూటమి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలతో డబులింజన్ సర్కార్ ఏపీని ప్రగతి పథంలోకి తీసుకెళుతోంది. రాష్ట్ర భవిష్యత్తుకు పునాదివేసేలా కూటమి ప్రభుత్వ బడ్జెట్ ఉంది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటితో రాష్ట్ర ప్రగతి దిశగా పరుగులు పెడుతుంది'అభివృద్ధి కార్యాచరణ పై బిజెపి అధికార ప్రతినిధి లకు దిశా నిర్దేశం చేసిన బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

### 'బాబుకు రైతులంటే చిన్నచూపు.. మరోసారి తేలిపోయింది'

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతాంగం పూర్తిగా సంక్షోభంలో చిక్కుకుందని.. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ రంగం నిర్వీర్యం అయిపోయిందన్నారు."ఈ బడ్జెట్ చూశాక ప్రభుత్వం దృష్టిలో అసలు రైతులు లేరని తేలిపోయింది. బస్తా యూరియా కూడా అందించలేని ప్రభుత్వం ఇది. కిలో మంచి విత్తనాలు కూడా అందించలేని దగా ప్రభుత్వం ఇది. కానీ తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎలా చెప్పుకుంటున్నారు?. అన్నదాత సుఖీభవ కింద రూ.10,200 కోట్లు బడ్జెట్‌లో పెట్టాలి. కానీ రూ.6,600 కోట్లు మాత్రమే పెట్టడం ద్వారా రైతులను ఏం చేయదలచుకున్నారు?. ప్రభుత్వం దెబ్బకు రైతులంతా కూలీలుగా మారి పోతున్నారు..బడ్జెట్‌లో అసలు కౌలు రైతు ప్రస్తావనే లేదు. రైతు సంక్షేమం మీద ఈ ప్రభుత్వానికి ఒక వ్యూహం లేదు. ధరల స్థిరీకరణ నిధి కింద రైతు ప్రభుత్వం ఏటా రూ.3 వేల కోట్లు పెట్టేవారు. గిట్టుబాటు ధరలేకపోతే ప్రభుత్వమే ఆదుకునేది. మరి కూటమి ప్రభుత్వం ఆ స్థాయిలో ఎందుకు కేటాయించలేదు?.. జగన్ తెచ్చిన ఉచిత బీమా సౌకర్యాన్ని ఎత్తేసి రైతుల కడుపు కొట్టారు. చంద్రబాబు అడుగడుగునా రైతులను మోసం చేశారు. ఎన్నికలకు ముందు నోటికి వచ్చినట్టు హామీలు ఇచ్చి ఇప్పుడు నిలువునా ముంచారువైఎస్సార్ హయాంలో హార్టికల్చర్ వచ్చింది. కానీ చంద్రబాబు మాత్రం నిస్సిగ్గుగా తన ఘనత అన్నట్లుగా మాట్లాడుతున్నారు. చంద్రబాబుకు ప్రైవేటీకరణ మీద ప్రేమ.. చివరకు రైతు బజార్లను కూడా నిర్వహించలేక, ప్రైవేట్ వ్యక్తుల చేతికి పెడుతున్నారు. చంద్రబాబు, లోకేష్‌కు భజన చేయటంలో కూటమి ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు.

## బండి సంజయ్ సైకో జోకర్

కేంద్రమంత్రి బండి సంజ య్ ఒక సైకో జోకర్‌గా మారారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎద్దేవ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సహకారం తీసుకున్నా, బీజేపీకి సీట్లు రాలేదని శనివారం గాంధీ భవన్‌లో మీడియాకు చెప్పారు. సిరిసిల్లలో ప్రచారం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కరీంనగర్‌లో ఎందుకు ప్రచారం చేయలేదని అద్దంకి ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు బాగా వచ్చాయని చెప్పుకుంటున్న కేటీఆర్.. కేంద్రమంత్రి తనదే పై చేయి అనుకున్నట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవ చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అరగుండు పై ప్రజలు కొబ్బరికాయ కొట్టారన్నారు. బీఆర్ఎస్ గుమస్తా పత్రిక నమస్తే తెలంగాణలో రాతలను చూస్తే జాలేస్తోందన్న అద్దంకి.. ప్రజాతీర్పును వక్రీకరించి తప్పుడు రాతలు రాశారని, వారికి సిగ్గుండాలని విమర్శించారు.

## చంద్రబాబు మోసాలకు అద్దంపట్టే బడ్జెట్: కాకాణి

వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రవేశ పెట్టిన ఐదు బడ్జెట్‌లు ప్రజా ఆమోదయోగ్యమైనవని.. కరోనా లాంటి పరిస్థితుల్లో సైతం సంక్షేమం ఎక్కడా ఆగలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దారుణంగా ఉందని.. ఆడ బిడ్డ నిధి, నిరుద్యోగ భృతి కేటాయింపు లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు సైతం అంతంతమాత్రమే కేటాయింపులు జరిపారన్నారు."అన్నదాత సుఖీభవ పథకానికి 6 లక్షల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. రైతులను నిట్టనిలువునా మోసం చేసే బడ్జెట్. ఉద్యోగులను, కార్మికులను ఇలా అన్ని రంగాల వారిని మోసం చేశారు. అన్ని సామాజిక వర్గాలకు అన్యాయం చేసిన బడ్జెట్‌గా చూడాలి. చంద్రబాబు మోసాలకు అద్దం పట్టే బడ్జెట్" అంటూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.

## పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడింది

శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గంలో నూతన సిమెంటు రోడ్డు నిర్మించి ప్రారంభించాం. కోటప్పకొండ భక్తుల గిరి ప్రదక్షిణ మార్గంలో రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నా, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం. ఆలయాల అభివృద్ధికి, ధర్మపరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మరోసారి తెలియజేస్తూ, ప్రతి ఒక్కరికీ ఆ పరమశివుని అనుగ్రహం కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ, ప్రజలందరికీ పవన్ కల్యాణ్ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.జనసేన పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ రెండు వార్డులను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14 వార్డులో ఆరూరి విజయలక్ష్మి, మంచిర్యాల కార్పొరేషన్‌లో అగ్గు సాగర్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ ఈ ఫలితాలపై స్పందించారు.ప్రారంభంలో పార్టీ ఏ విధంగా ఉందో ఆయన గుర్తు చేసుకున్నారు. పార్టీ తొలినాళ్లను గుర్తు చేసుకుంటే దారంతా గతుకులు, భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని అన్నారు. చిన్నపాటి ఆసరా కూడా లేదని, అయినప్పటికీ ఏదో కొద్దిగా ఆశ ఉండేదని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసించిన వీరమహిళలు ఝాన్సీలక్ష్మీబాయి స్ఫూర్తిని నింపుకుని ఉద్యమ స్ఫూర్తితో జనసైనికులు ఎలాంటి ఒడిదుడుకులనైనా తట్టుకునేందుకు సన్నద్ధమయ్యారని అన్నారు.తెలంగాణలో 332 చోట్ల పోటీ చేశామని, ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానం తమకు దక్కాయని అన్నారు. మహా వృక్షమైనా చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటూ మొలక వేస్తుందని అన్నారు. విశ్వవిజేత కూడా తల్లి కడుపులో అణువంతే ఉంటాడని అన్నారు. కోటి రతనాల తెలంగాణలో జనసేన విజయ ప్రయాణం లేలేత అడుగులతో మొదలైందని, ఇప్పుడు తాము సాధించిన విజయాలు భవిష్యత్తు ప్రస్థానానికి బలమైన స్ఫూర్తిని ఇస్తాయని అన్నారు.పార్టీ ఉద్భవించిన నేలపై తమకు దక్కిన తొలి విజయం ఇది అని పవన్ కల్యాణ్ అన్నారు. పోరాట పటిమ, సంస్కృతి సంప్రదాయాల శక్తిని, సాహితీ సౌరభాన్ని అణువణువునా నింపుకున్న తెలంగాణ నేల తల్లికి హృదయ పూర్వక పాదాభివందనాలు అంటూ ప్రకటనలో పేర్కొన్నారు.శివరాత్రి పండుగ రోజు జనసేన పార్టీకి మరో శుభారంభం అయింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు.పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో ప్రేరణ కలిగించే వారిని "సాధక్"గా, పరోక్షంగా సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు అందించే వారిని "ప్రదాత"గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు.జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని... ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. చిన్న వ్యాపారులు, కూలీలు, చదువుకున్నవారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడిచేవారే ముఖ్యమని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల మొత్తం వ్యయంతో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బడ్జెట్ గ్రామం నుంచి గ్లోబల్ స్థాయి వరకు, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత ఇలా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే 360ీ సమతుల్య గ్రోత్ మోడల్‌గా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుందని చెప్పారు.

# లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు... నా పని నేను చేస్తున్నా

నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామని, వారి పనిపై సర్వేలు నిర్వహించి వ్యక్తిగత నివేదికలను సీల్డ్ కవర్లలో అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ నివేదికలు వారికి అద్దం పట్టినట్టుగా ఉంటాయని, లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తొమ్మిది ముఖ్య అంశాలపై అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1995 -96 మాదిరిగానే నిక్కచ్చిగా వ్యవహరిస్తానని పేర్కొన్న చంద్రబాబు .. సీల్డ్ కవర్లలో ఇచ్చే నివేదికల ద్వారా ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలను స్పష్టంగా తెలియజేస్తున్నామని, మార్పు రాకపోతే నష్టం వాళ్లకేనని హెచ్చరించారు. ఇకపై ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇదే సందర్భంగా లోకేశ్ తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని కితాబు ఇచ్చారు. ముఖ్యంగా మంగళగిరి చేనేత చీరలకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించే ప్రయత్నాలను అభినందిస్తూ, ఇవి చేనేత రంగానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, అధికారం అంటే పేదల సేవ అని భావించిన నాయకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను, సేవలను కొనసాగించేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం సాగుతోందని పేర్కొన్నారు.ట్రస్ట్ స్థాపించి నేటికి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవకు నిజమైన అర్థాన్ని ఇచ్చిన, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించిన ఆయన బాటలో సేవలు కొనసాగిస్తోంది ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అని వెల్లడించారు. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తుల్లో సాయం వంటి కార్యక్రమాలతో ట్రస్ట్ సమాజంలో తిరుగులేని ముద్ర వేసిందన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతర సేవలు అందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అసామాన్యం అని కొనియాడారు.మహిళా సాధికారతలో, జీవనోపాధి కల్పనలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ప్రజలకు, కష్టాల్లో ఉన్నవారికి మరింత చేరువయ్యేలా ట్రస్ట్ సేవలను విస్తరిస్తూ.. అత్యంత సమర్థవంతమైన సేవలను ఇచ్చే సంస్థగా ట్రస్ట్‌ను నడుపుతున్న.. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి, వారి బృందానికి అభినందనలు తెలియజేశారు. ట్రస్ట్ కార్యక్రమాలకు వివిధ రూపాల్లో సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఇలాగే కొనసాగుతూ కోట్ల మందికి అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు.దశాబ్దాల క్రితం స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు.. సమాజ సేవే పరమావధిగా నేటికీ కొనసాగుతున్నాయి. అలాంటి ఈ ట్రస్ట్ నేడు.. అంటే ఆదివారం శివరాత్రి పర్వదినం వేళ 30వ వసంతంలోకి అడుగు పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ ఖాతా వేదికగా ఇలా స్పందించారు. 'తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, అధికారం అంటే పేదల సేవ అని భావించిన నాయకుడు.. నందమూరి తారక రామారావు గారి ఆశయాలను, సేవలను కొనసాగించేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం సాగుతోంది. ట్రస్ట్ స్థాపించి నేటికి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను' అని అన్నారు.'ప్రజా సేవకు నిజమైన అర్థాన్నిచ్చిన సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించిన ఆయన బాటలో సేవలు కొనసాగిస్తోంది ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తుల్లో సాయం వంటి కార్యక్రమాలతో.. సమాజంలో ట్రస్ట్ తనదైన ముద్ర వేసింది.

## వలిని వేధిస్తున్నప్పుడు భరించాల్సివచ్చినందుకు చాలా బాధపడుతున్నాను

ఆ వ్యక్తి ఈ ఘటనకు పాల్పడగా సోషల్ మీడియాలో వీడియో తెగ వైరల్ అయింది. వలితో బలవంతంగా కోవా బన్ తినిపించడం.. చుట్టూ అంతమంది చేరి ఇబ్బంది పెట్టడంతో ఆతడు ఆందోళన చెందడం చూసి నెటిజన్లు ఎమోషనల్ అయ్యారు.ఈ ఘటన సోషల్ మీడియాను షేక్ చేయగా తాజాగా దీనిపై ఏపీ మంత్రి నారాలోకేష్ స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన లోకేష్.. సోదరుడు వలిని వేధిస్తున్నప్పుడు భరించాల్సివచ్చినందుకు తాను చాలా బాధపడుతున్నానని తెలిపారు. ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం మరియు సోదరభావం కోసం నిలబడే తెలుగు సమాజంలో ఇలాంటి విభజన, మతపరమైన ప్రవర్తనకు స్థానం లేదన్నారు. త్వరలోనే వలిని కలుస్తానని.. ఎంతో ప్రసిద్ధి చెందిన భోవా బన్ రుచి చూడగటానికి ఎదురుచూస్తున్నానని చెప్పారు. మేమంతా కలిసి నిలబడతామని లోకేష్ పేర్కొన్నారు.తెలంగాణలోని మేడారం జాతరలో కర్నూలుకు చెందిన ఓ చిరు వ్యాపారి వేధింపులకు గురికావడం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధితుడైన వలికి బహిరంగంగా క్షమాపణ చెప్పారు.వివరాల్లోకి వెళితే, కర్నూలు జిల్లాకు చెందిన వలీ అనే చిరు వ్యాపారి మేడారం జాతరలో కోవా బన్ అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో కొందరు యూట్యూబర్లు అతడిని అడ్డుకుని, 'ఫుడ్ జిహాద్' చేస్తున్నావంటూ ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, అతడితో బలవంతంగా కోవా బన్ తినిపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోపై స్పందించిన నారా లోకేశ్, తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన సోదరుడు వలీ గారూ, మీకు ఈ బాధ కలిగినందుకు చాలా విచారంగా ఉంది. ఇలాంటి విభజనకరమైన, మతతత్వ ప్రవర్తనకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మన సమాజం ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావంతో నిలిచింది" అని లోకేశ్ పేర్కొన్నారు.అంతేకాకుండా, "త్వరలో మిమ్మల్ని కలిసి మీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను! మనమంతా కలిసి ఉందాం" అంటూ వలీకి భరోసా ఇచ్చారు. లోకేశ్ స్పందనపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే ఒక భరోసా, నమ్మకమని.. ఏపీ విద్యా, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి ద్వారా ఈ ట్రస్ట్ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. ఈ ట్రస్ట్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందిస్తోందని వివరించారు. సామాజిక సేవే పరమావధిగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఆదివారంతో 30వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ట్రస్ట్‌కు లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారాయన.అలాగే.. ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి లోకేశ్. భోళా శంకరుడు లింగోద్భవం చెందిన పవిత్రమైన రోజు.. ఈ మహా శివరాత్రి అని ఆయన పేర్కొన్నారు. ఉపవాసం, జాగరణతో నీలకంఠుడి కృపకు ప్రజలు పాత్రులు కావాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 48వ వార్షిక సంచికను ఆవిష్కరించిన ఆయన, విద్యా రంగం పై ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వివరించారు.అత్యాధునిక వసతులతో పాఠశాలల పునర్నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం భవనాలు మాత్రమే కాదని, అవి విజ్ఞాన కేంద్రాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## "బంజారా ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు

సమాజ సేవే ఉన్నతమైన ధర్మమని చాటి చెప్పిన ఆ మహనీయుడి ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయం. నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా"ా జగన్ నివాళులుప్రముఖ బీసీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఇలాపురం వెంకయ్య మృతిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాపురం వెంకయ్య ప్రజలకు, సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాక సమాజానికే తీరని లోటన్నారు. వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని కోరుకుంటూ, వెంకయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఇలాపురం వెంకయ్య.. ప్రముఖ బీసీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ, శనివారం (ఫిబ్రవరి 14)న మరణించారు. ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. విజయవాడలో ఆయన వ్యాపార, రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 'పరమశివుడి లింగోద్భవానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ.. పరమభక్తికి నిదర్శనం. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఆచరించే ఉపవాసం, జాగరణ నిష్ఠాగరిష్టతను చాటుతాయి' అని వైఎస్ జగన్ అన్నారు. 'ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలం మల్లన్న స్వామివారి ఆలయం కొలువై ఉన్న పవిత్ర ప్రదేశం మన రాష్ట్రమని అభివర్ణించారు. మహాశివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేసే భక్తులు భక్తి శ్రద్ధలతో శివార్చన, పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించిన వైఎస్ జగన్.. రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుడి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు.వాటి అభివృద్ధి కోసం అర్బన్ చాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఈ పథకానికి కేంద్ర సాయంగా ఏకంగా రూ.లక్ష కోట్లను కేటాయించింది! ఈ పథకం 2025--26 నుంచి 2030--31 ఆరథక సంవత్సరం దాకా ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. అనంతరం అవసరాన్ని బట్టి మరింతకాలం పొడిగిస్తారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఏఐ సదస్సు సోమవారం నుంచి ఢిల్లీలో ప్రారంభం కానుంది. ఐదు రోజుల పాటు సాగే ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, ముఖ్య నేతలతో పాటు దిగ్గజ ఏఐ కంపెనీల సీఈఓలు తదితరులు పాల్గొంటున్నారు. సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 40 మందికి పైగా సీఈఓలతో భేటీ కానున్నారు. వీరిలో శామ్ ఆల్టమన్ (ఓపెన్ఏఐ), బిల్ గేట్స్, డేరియో అమొడెయ్ (ఆంత్రోపిక్) తదితరులున్నారు. భారత్‌లో పెట్టుబడి ప్రణాళికలను గురించి వీరంతా తమ ఆలోచనలను ప్రధానితో పంచుకోనున్నారు. ఈ సదస్సు సందర్భంగా పలు రంగాల్లో ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేరకు ఏఐ పెట్టుబడులకు ఒప్పందాలు కుదురతాయని అంచనా. వచ్చే నాలుగేళ్లలో భారత్‌లో ఏకంగా రూ.15 లక్షల కోట్ల మేరకు పెట్టుబడి ప్రణాళికలను మైక్రోసాఫ్ట్ గత డిసెంబర్లో ప్రకటించడం తెలిసిందే. ఏఐ మౌలిక సదుపాయాలు, క్లౌడ్ సామర్థ్య పెంపు, అత్యాధునిక డిజిటల్ నైపుణ్యాల్లో లక్షలాది మంది యువతకు శిక్షణ తదితరాలపై ఈ మొత్తాన్ని వెచ్చించనున్నట్టు కంపెనీ వెల్లడించింది. ఇందులో పాల్గొనేందుకు ఇప్పటికే ఏకంగా 2 లక్షల మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు. గత ఏఐ సదస్సులు పారిస్, సియోల్ తదితర నగరాల్లో జరిగాయి. నగరాలు తమ కాళ్లపై తాము నిలబడేలా, మార్కెట్ నుంచి నిధులు సమీకరించుకునేలా యూసీఎఫ్‌ను కేంద్రం రూపొందించింది. ఇందులో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేపట్టే పట్టణాభివృద్ధి ప్రాజెక్టుల్లో 25% నిధులను యూసీఎఫ్ కింద కేంద్రం ఇస్తుంది. ఇందుకోసం ప్రాజెక్టు నిధుల్లో కనీసం 50 శాతాన్ని రాష్ట్రాలు మార్కెట్ నుంచి సమీకరించాల్సి ఉంటుంది. మున్సిపల్ బాండ్లు, బ్యాంక్ రుణాలు లేదా పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వాటిని సమకూర్చుకోవాలి. మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, లేదా స్థానిక సంస్థలు భరించాలి.

# నిత్యం అబద్ధాలేనా?

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిత్యం అబద్ధాలు చెప్పడం అనే కొత్త సంప్రదాయాన్ని రాహుల్ ప్రారంభించాడని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డారు. గొంతు చించుకొని గట్టిగా అబద్ధం చెప్పడం, దాన్ని పునరావృతం చేయడం, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలని చూడడం రాహుల్ విధానంగా మారిపోయిందని విమర్శించారు. రాహుల్ అబద్ధాల ఫ్యాక్టరీ వెనకున్న అసలు బాగోతాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. యూకే, ఈయూ, అమెరికాలతో కుదుర్చున్న వాణిజ్య ఒప్పందాలతో మన రైతులకు, మత్స్యకారులకు, పాడి పరిశ్రమకు లాభమే తప్ప ఎలాంటి నష్టం ఉండదన్నారు. అయినప్పటికీ రాహుల్ తప్పుడు ప్రచారంతో వారిని భయోత్పాతానికి గురి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను మోదీ ప్రభుత్వం తప్పనిసరిగా కాపాడుతుందన్నారు. విదేశాలతో వాణిజ్య ఒప్పందాల గురించి క్షుణ్నంగా తెలుసుకొని మాట్లాడాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. శనివారం పుదుచ్చేరిలోని కారైకల్‌లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. విదేశాలతో వాణిజ్య ఒప్పందాల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని తేల్చిచెప్పారు. మన ప్రయోజనాలు 100 శాతం కాపాడుకొనేలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని వివరించారు. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదని అమిత్ షా ఉద్ఘాటించారు. పుల్వామా దాడి తర్వాత ఉగ్రవాద శిబిరాలపై సర్జికల్ దాడులు చేసిన ఘనత మోదీ నిర్ణయాత్మక నాయకత్వానిదేనని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్‌తో ముష్కర మూకలకు గట్టిగా బుద్ధి చెప్పామని అన్నారు. పుదుచ్చేరి అభివృద్ధి జరగాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విషయం తెలిసిందే.ఈ క్రమంలో వచ్చిన గ్రామ పంచాయతీ, మున్సినల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా వారు పోటీ చేయలేదు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కవిత అనుచరులు పలు మున్సిపాలిటీల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాగా త్వరలోనే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రాబోతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ కవిత కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారని ఆమె స్పష్టం చేశారు. అయితే, ఏ గుర్తుపై పోటీ చేస్తామనేది ఇప్పుడే వెల్లడించలేమని పేర్కొంటూ కవిత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపారు. ఈ ప్రకటనతో స్థానిక సంస్థల ఎన్నికల వేళ క్షేత్రస్థాయి రాజకీయాలు మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకే పరిమితమైన తెలంగాణ జాగృతిని ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దించడం ద్వారా తన రాజకీయ వ్యూహాన్ని కవిత మరో స్థాయికి తీసుకెళ్లారు. కేవలం పార్టీ ప్రచారం కోసమే కాకుండా, స్వతంత్ర శక్తిగా గ్రామస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ అడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ప్రధాన రాజకీయ పార్టీల సమీకరణలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు.ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు.ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు




**ఆలేరు ఫిబ్రవరి 15.(అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం తో పాటు మీ యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వచ్చి స్వామివారిని దర్శించుకుని, అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి కరుణతో తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, రాలేదు పట్టణ, మండలంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మొక్కులు చెల్లించారు.

## మున్సిపల్ సమావేశ మందిరాన్ని పరిశీలించిన అధర్నపు కలెక్టర్ భాస్కర్ రావు



**భువనగిరి ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** నేడు జరిగే మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ సమావేశ మందిరాన్ని ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సజావుగా జరిగేందుకు ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని సూచించారు. అధికారులు అప్రమత్తమై, భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర ఎమ్మెల్యేలు




**కొత్తగూడెం ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారంనాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమను ఎన్నుకున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## నేడు జరిగే చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అన్ని వర్గాల ప్రజలను కోరిన మాజీ ఎంపీపీ శ్రీశైలం....



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలో గల టోల్ గేటు నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించే భారీ కాన్వాయ్ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీపీల కార్యనిర్వాహక అధ్యక్షులు చీర శ్రీశైలం కోరారు. ఆదివారం నాడు ఆయన అఖండ భూమితో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఐలయ్య




**రాజపేట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామ సమీపంలోని వాగుపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య గ్రామ సర్పంచ్ ఇంజ లక్ష్మి నరేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య, రాజాపేట మండల అధ్యక్షులు బల్ల మహేష్, నాయకులు చక్రాల బాబు, గోలి కిరణ్, ఇంజ కరుణాకర్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ బిక్షం పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలి

ఆత్మకూర్ ఎం సర్పంచ్ ధనలక్ష్మి పిలుపు...



**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** నల్లగొండ మాజీ ఎంపీ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మపురి ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆత్మకూర్ ఎం సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ధర్మ బిక్షం 14వ జయంతి సందర్భంగా ఈ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో గల ధర్మవృక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మ విద్య తెలంగాణ తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజల కోసం, గీతా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయులు అని కొనియాడారు. ఆయన పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల సంక్షేమం కోసం నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, నాయకులు ఘనగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య, నాతి రాజు, రంగ సత్యనారాయణ, లోడి శ్రీను, పొన్నగాని జహంగీర్, బొడిగె వెంకన్న, పోతగాని మల్లేష్, రంగ స్వామి, పంజాల కృష్ణమూర్తి, శిగ శ్రీను, బబ్బూరి శివలింగం, రంగ శ్రీను, చెరుకు విష్ణు, బూడిద శేఖర్, రాగటి మచ్చగిరి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు...

# షెడ్యూల్ కులాల జేపసి ఏర్పాటుకు సన్నాహక సమావేశం



**భద్రాచలం, ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం పట్టణంలో హరిత టూరిజం నందు షెడ్యూల్ కులాల జేపీసీ ఏర్పాటు కోసం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాలంతో అదేవిధంగా పేరియార్ రామస్వామి,నారాయణ గురు,సాహు మహారాజ్,సంతు గాడ్గే బాబా మరికొందరి మహనీయుల స్ఫూర్తితో షెడ్యూల్ కులాల జేపీసీ ఏర్పాటుకు నాయకులు నిర్ణయించడం జరిగింది.స్వతంత్రం వచ్చి ఏండ్లు గడుస్తున్న భారత రాజ్యాంగం లోని హక్కులు అమలు పరచవల్సిన పాలకులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసి ఈ దేశంలో ఉన్న షెడ్యూల్ కులాలకు రాజ్యాంగ బద్దంగా అందవలసిన ఫలాలను అందకుండా చేస్తున్నాయని అందుకే ఈ దేశంలో ఉన్న షెడ్యూల్ కులాలలో ఉన్న అన్ని కులాలు ఏకతాటిపై ఒకే నిర్ణయానికి వచ్చి తమ తమ హక్కులను సాధించేందుకు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా షెడ్యూల్ కులాల జేపీసీ ఏర్పాటుకు నిర్ణయించడం జరిగింది .ఈ జేపసి ద్వారా షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న అన్ని కులాల సమస్యలను ఒక వేదిక పై నుండి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం సమాజంలో జరుగుతున్న షెడ్యూల్ కాస్ట్ లపై దాడులను నియంత్రించే విధంగా అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియజేసేందుకు,షెడ్యూల్డ్ కులాలలో అసమానతలు తొలగించే విధంగా ఈ షెడ్యూల్ క్యాస్ట్ జేపీసీ కృషి చేస్తుందని ఈ సమావేశంలో వివరించడం జరిగింది.సామాజిక న్యాయం కోసం అవసరమైతే ఈ జేపీసీలో ఉన్న న్యాయవాదుల ద్వారా కోర్టులను ఆశ్రయించి త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పనిచేసేందుకు న్యాయవాదులు ముందుంటారని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.భవిష్యత్తులో ఒక కార్యచరణ ప్రణాళిక ద్వారా జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న అన్ని కులాలను మేల్కొలిపే విధంగా ఈ జేపీసీ పనిచేస్తుందని సమావేశంలో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది అవులూరి సత్యనారాయణ ,న్యాయవాది సాధనపల్లి సతీష్,పలువురు నాయకులు అల్లాడి పౌల్రాజ్,గడ్డం సుధాకర్ రావు ,ఏవి రావు,పూస శ్రీను,రావులపల్లి తిరుపతిరావు, చీదరగడ్డ శేఖర్,కోగిల గాంధీ,కేసు పాక రవి,కోట దిలీప్,తిప్పనపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** దేశంలోనే మొట్టమొదటి రోడ్డు-రైలు హైబ్రిడ్ అండర్‌వాటర్ టన్నెల్ నిర్మిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రూ. 18, 600 కోట్లతో వస్తున్న ఈ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ అప్రూవ్ చేసింది. అస్సాంలోని బ్రహ్మపుత్ర నది అడుగున ఆధునిక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయాలనే ప్రతిష్ఠాత్మక ప్రణాళికకు ఈ ప్రాజెక్టుతో బీజం పడింది. నది కిందుగా రోడ్డు-రైలు మార్గాలను కలిపే దేశపు తొలి అండర్‌వాటర్ సొరంగం నిర్మించేందుకు అనుమతి లభించింది. ఈ ప్రాజెక్ట్‌ను అత్యాధునిక ట్విన్ ట్యూబ్ టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎం) సాంకేతికతతో నిర్మించనున్నారు. ఇందులో ఒక ట్యూబ్ పూర్తిగా రైల్వే రవాణాకు, మరో ట్యూబ్ రహదారి ప్రయాణానికి కేటాయించనున్నారు. ఈ సొరంగం మొత్తం పొడవు సుమారు 33.7 కిలోమీటర్లుగా ఉండనుంది. అస్సాంలో రవాణా కనెక్టివిటీని పూర్తిగా మార్చే సామర్థ్యం ఈ ప్రాజెక్ట్‌కు ఉందని కేంద్రం భావిస్తోంది.

**ట్విన్-ట్యూబ్ రోడ్డు-రైలు టన్నెల్‌కు రూ.18,662 కోట్లకు పైగా నిధులు.**

ముఖ్యంగా నది కారణంగా ఎదురయ్యే ప్రయాణ ఆలస్యం, వాతావరణ ప్రభావాల సమస్యలను ఈ సొరంగం ద్వారా గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అస్సాంలో బ్రహ్మపుత్ర నది కిందుగా దేశంలోనే తొలిసారిగా నిర్మించబోయే అండర్‌వాటర్ ట్విన్-ట్యూబ్ రోడ్డు-రైలు టన్నెల్‌కు రూ.18,662 కోట్లకు పైగా నిధులను కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం లభించడం రాజకీయంగా.. అభివృద్ధి పరంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇది టెక్నాలజీ పరంగా భారత్‌లోనే ఒక మైలురాయిగా నిలవనుంది. ట్విన్-ట్యూబ్ టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎం) సాంకేతికతతో ఈ సొరంగం నిర్మించబడుతుంది. ఇందులో ఒక ట్యూబ్ రోడ్డు వాహనాల రాకపోకలకు, మరో ట్యూబ్ రైల్వే రవాణాకు ఉపయోగపడుతుంది. మొత్తం ప్రాజెక్ట్ పొడవు సుమారు 33.7 కిలోమీటర్లు కాగా, అందులో 15.79 కిలోమీటర్లు నేరుగా బ్రహ్మపుత్ర నది అడుగున నిర్మించే అండర్‌వాటర్ టన్నెల్ భాగం. మిగిలిన భాగం ఆధునిక కట్ అండ్ కవర్ పద్ధతిలో నిర్మించనున్నారు.

**ఉత్తర పూర్వ భారత ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతం**

ఈ మహత్తర సొరంగం అస్సాంలోని గోహ్‌పూర్ ప్రాంతాన్ని నూమాలిగఢ్‌తో నేరుగా అనుసంధానం చేస్తుంది. ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణించాలంటే సుమారు 240 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది, దీనికి ఆరు గంటల వరకు సమయం పడుతుంది. అయితే ఈ టన్నెల్ పూర్తయిన తర్వాత అదే ప్రయాణం కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణ దూరం కూడా కేవలం 34 కిలోమీటర్లకు తగ్గనుంది. ఇది ప్రజలకు మాత్రమే కాకుండా వ్యాపారాలు, సరుకు రవాణాకు కూడా గణనీయమైన లాభాన్ని ఇస్తుంది. ఆర్థికంగా చూస్తే.. ఈ ప్రాజెక్ట్ ఉత్తర పూర్వ భారత ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతం ఇవ్వనుంది. కనెక్టివిటీ మెరుగుపడటంతో పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాలు వేగంగా విస్తరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక సరుకులు తక్కువ సమయంలో మార్కెట్లకు చేరుకోవడం వల్ల ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. భద్రతా పరంగా కూడా ఈ టన్నెల్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

# రాష్ట్రంలో సమ్మర్ లో వర్షాలు.. ఆ నాలుగు రోజులు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో శీతాకాలం ముగిసినట్లుగానే భావించాలి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఎండలు, ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇక రాష్ట్రంలో కొన్ని రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు అలాగే రాత్రి ఉష్ణోగ్రతలు 17- 19 డిగ్రీలు ఉంటాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. క్రమంగా ఉష్ణోగ్రతల్లో భారీ పెరుగుదల ఉంటుందని వివరిస్తున్నారు. అలాగే ఫిబ్రవరి 25 నుంచి 28 మధ్య ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు.తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా ప్రకారం.. రాష్ట్రంలో ఎండాకాలంలో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. వేసవి ప్రథమార్థంలో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ లో ఎండలతో పాటు వర్షాలు కూడా ఉంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తన ఎక్స్ వేదికగా తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఎండాకాలంలో వర్షాలు ఉంటాయని వెల్లడించారు. తెలంగాణ వెదర్ మ్యాన్ ప్రకారం.. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరగడమే కాకుండా అక్కడక్కడా వర్షాలు కూడా స్టార్ట్ అవుతాయి. ఈ మేరకు 3 నెలలపాటు వర్షాలుంటాయని... తర్వాత అసలైన ఎండాకాలం మొదలవుతుందని హెచ్చరిస్తున్నారు. మే, జూన్ లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఎండలు మండిపోతాయని వెదర్ మ్యాన్ తెలిపారు. ఇక రాష్ట్రంలో 2023లోని వాతావరణ పరిస్థితులు ఈసారి కూడా రిపీట్ అయ్యే అవకాశం ఉందని.. ఈ సారి సమ్మర్ ఎక్కువ రోజులు ఉంటుందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు. అంతేకాక నైరుతి రుతుపవనాలు ఈ సారి ఆలస్యం అవుతాయని.. అప్పటివరకు ఎండలు, ఉక్కపోత తప్పవని చెబుతున్నారు. ఇక రాబోయే రెండు రోజులు రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## 114 రాఫెల్ జెట్ల కొనుగోలుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** దీర్ఘకాలంగా పెండింగ్‌లో రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం గురువారం పచ్చజెండా ఊపింది. ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇంత భారీ స్థాయిలో రక్షణ రంగాన్ని ఆధునీకరించి బలోపేతం చేయడానికి ఆమోదం లభించడం ఇదే మొదటిసారి. ఇందుకోసం రూ. 3.6 లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చించనున్నది.లిఇందులో భాగంగా 114 రాఫెల్ జెట్లతోపాటు అమెరికా తయారీ 6 బోయింగ్ పీ8-ఐ నిఘా విమానాలు భారతీయ నౌకా దళానికి సమకూరనున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన గురువారం జరిగిన నేషనల్ అక్విజిషన్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది.

## ఇక పై మారనున్న 'ఆధార్' రూపం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** ఆధార్ కార్డు భద్రతను మరింత పెంచేందుకు యు ఐ డి ఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కార్డుపై పేరు, చిరునామా, ఆధార్ నంబర్ వంటి వివరాలు కనిపించవు. కేవలం ఫోటో, క్యూఆర్ (ఓ ఆర్ ) కోడ్ మాత్రమే ముద్రిస్తారు. వెరిఫైడ్ స్కానర్లతో స్కాన్ చేసినప్పుడు మాత్రమే వివరాలు వెల్లడవుతాయి. వ్యక్తిగత సమాచారం ఇతరుల చేతికి చిక్కకుండా, డేటా దుర్వినియోగాన్ని అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశం.

## 22 భాషల్లో 'భారత్‌జెన్'...

BharatGen
GenAI for Bharat, by Bharat

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** విదేశాలకు చెందిన చాట్‌జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్‌సీక్, పర్‌ప్లెక్సిటీలకు దీటుగా 'లిభారత్‌జెన్' పేరిట ఓ స్వదేశీ ఏఐ చాట్‌బాట్ త్వరలో అందుబాటులోకి రానున్నది. పౌర సేవలు, విద్య, వైద్యం, వాణిజ్య రంగాలకు ఉపయుక్తంగా ఐఐటీ బాంబే ఇంజినీర్లు ఈ చాట్‌బాట్ ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టారు. ఇంగ్లిష్, హిందీతో పాటు మరో 20 భారతీయ భాషల్లో చాట్‌బాట్ సేవలు అందించనున్నది. హస్తకళలు, చేనేత, సంస్కృతి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఈ చాట్‌బాట్ ఓ మిత్రుడిగా సాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఎస్ఎంఎస్ ల పేరుతో రూ.3,388 కోట్ల వసూలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** గడచిన మూడు ఆర్థిక సంవత్సరాల్లో (2023-25) దేశంలోని 11 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎస్ఎంఎస్ సేవల ద్వారా ఏకంగా రూ.3,388 కోట్లు వసూలు చేసినట్లు పార్లమెంట్ గణాంకాలు వెల్లడించాయి. అత్యధికంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.1,188 కోట్లు ఆర్జించింది. ాదీ× మాత్రం 2020 నుంచి ఈ ఎస్ఎంఎస్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయడం గమనార్హం. బ్యాంకులు ప్రతి ఎస్ఎంఎస్కు ఛార్జీలు వసూలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## కేవలం 45 పైసలకే రూ.10 లక్షల రైల్వే బీమా




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** భారతీయ రైల్వే ప్రయాణికులకు అత్యంత చౌకైన బీమా సౌకర్యాన్ని అందిస్తోంది. ఐఆర్సీటీసీ ద్వారా ఆన్లైన్లో టికెట్ బుక్ చేసుకునేవారు కేవలం 45 పైసల ప్రీమియంతో రూ.10లక్షల వరకు ఇన్సూరెన్స్ పొందవచ్చు. ప్రమాదవశాత్తు మరణించినా లేదా పూర్తి వైకల్యం ఏర్పడినా రూ.10 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.7.5 లక్షలు, గాయపడితే ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.2లక్షలు అందుతాయి. టికెట్ బుకింగ్ సమయంలో ఈఆప్షన్ను ఎంచుకోవడం మర్చిపోవద్దు.

## ఈ నెల 16వ తేదిన అమరావతికి బిల్ గేట్స్: చంద్రబాబు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈనెల 16న అమరావతికి రానున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో చంద్రబాబు మాట్లాడారు. బిల్ గేట్స్‌న్న మూడు సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత తనదే అని అన్నారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వెల్లడించారు.

## బండ రామేశ్వరపల్లిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

ఘనంగా శివపార్వతుల కళ్యాణం..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని బండ రామేశ్వరంపల్లి లో మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి స్వయంభు మహాక్షేత్రం లో భక్తులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తుల శివనామ స్మరణలతో ఉత్సవాలు వేదం బ్రాహ్మణుల మంత్రోత్సరాల మధ్య, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ ఆలయముకు చరిత్ర కలిగిన ఆనవాళ్లు ఉన్నాయి. స్వయంభు మహాక్షేత్రం గా వెలసిన ఈ ఆలయంలో పూజలు చేస్తే భక్తులకు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం. ఆలయం కు వచ్చిన భక్తులకు అల్పాహారం, పాలు అందజేశారు. ఈ ఆలయం పురాతనమైన రాతితో చెక్కబడింది. శివరాత్రి మహా పర్వదినాన శివపార్వతుల కళ్యాణం, కోడి నాగుల ను ఆలయం చుట్టూ తిప్పడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలో రథోత్సవం, 16న జాతర చక్కర తీర్థం, భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాషెట్టి నాగరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు బా శెట్టి బుజ్జమ్మ నరేందర్, రావులపల్లి కమల శ్రీహరి గుప్తా, అర్చకులు గురుదేవ్ మహేష్, సిద్దయ్య, ఆలయ కమిటీ గ్రామ ప్రజలు భక్త బృందం పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 16-02-2026

## పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్





**రాజపేట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామం, మండల కేంద్రంలోని శివాలయంలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకం చేసి, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి సేవలను అందించారు....

## స్వామి వారి 32వ అఖండ జ్యోతి కార్యక్రమం ప్రారంభం



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి 32వ అఖండ జ్యోతి కార్యక్రమం ఆదివారం నాడు హైదరాబాదులోని బర్కత్ పుర నుండి ప్రతి సంవత్సరం తరహా లోనే ఈ సంవత్సరం కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 32వ అఖండ జ్యోతి యాత్ర కార్యక్రమాన్ని బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ యాత్ర ఫిబ్రవరి 18 నాడు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని ఎంపీ చామల తెలిపారు. యాత్రకు అన్ని వర్గాల ప్రజలు అపూర్వ స్వాగతం పలకాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర కౌన్సిలర్

**మోత్కూర్ ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని (బుజిలాపురం) ఐదో వార్డు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నాడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా మెడలో కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వార్డు అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, సీనియర్ నాయకులు చుక్క వెంకన్న, చింతల రాజిరెడ్డి, సందీప్ రెడ్డి, మహమ్మద్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు..

## కరివేములలో అగ్ని ప్రమాదం



**దేవనకొండ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం, కరివేముల గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది నిరుపేద కూలీ అయినటువంటి మాదిగ రంగనాయకులు యొక్క పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోవడంతో, ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు, బట్టలు, బీరువాలో ఉన్న 50000 నగదు వేసుకునే బట్టలు బంగారు వెండి నగలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపుగా 3 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు రైతు కంటతడి పెట్టారు. రోజువారి వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈ రైతుకు భారీగా నష్టపోయాడు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాల పంపిణీ



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు మొర్జంపాడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలను అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్త వారు భక్తులకు ఈ ప్రసాదాలను పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని వాసవి క్లబ్ అధ్యక్షులు ఖండే లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు దేవస్థాన కమిటీ పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన పేద రైతు కు ఆర్థిక సహాయం చేసిన గిడ్డయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్



**దేవనకొండ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా,దేవనకొండ మండలం, కరివేముల గ్రామంలో ఈరోజు ఉదయం నిరుపేద కూలీ మాదిగ రంగనాయకులు యొక్క పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోవడంతో, ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు, బట్టలు, బీరువాలో ఉన్న 50000 నగదు వేసుకునే బట్టలు బంగారు వెండి నగలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపుగా 3 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు రైతు కంటతడి పెట్టారు. రోజువారి వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈ రైతుకు భారీగా నష్టపోయిందని గ్రామ ప్రజలందరూ చాలా విచారిస్తున్నారు. ఇదే గ్రామంలో నివసిస్తున్న మాజీ సర్పంచ్ గిడ్డయ్య గౌడ్ మరియు వారి తమ్ముడు ఆ రైతుకు తమ వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి రైతుకు అండగా ఉంటామని తమ వంతు మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ వెంకట్ రాముడు, చంద్ర, తెలుగు వన్నూరప్ప, బోయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా గురజాల లోని దైద గ్రామంలో అమరలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చే సమయంలో ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ జానీ భాష ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆ కార్యకర్తకు నేరుగా కలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు ఎప్పుడూ అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు దీంతో జానీ భాషా కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు ఎప్పుడు మీ కుటుంబానికి ఇబ్బంది వచ్చిన తనకు వెంటనే కలవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు

## సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

ప్రభుత్వ విప్ బీర్ల...



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు 28వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 28వ జయంతి సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా ఇంచార్జి శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, జిల్లా నాయకులు వెంకటేష్ నాయకులు వెంకటేష్ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు మంచ నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవ (విజయోత్సవ) ర్యాలీకి అన్ని వర్గాల ప్రజలు రావాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్రాజ్...



**ఆలేరు ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయం సాధించి, చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవ విజయోత్సవ ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు కోరారు. ఆదివారం నాడు అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యల రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు....

## ఓట్ల లెక్కింపులో అవకతవకలు

అధికార పార్టీ దుర్వినియోగం...

బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ...



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపులో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల లెక్కింపులో జరిగిన కోకతోకలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర హైకోర్టు సైతం ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు....

## అప్పుల పైనే ఆధారపడ్డ రాష్ట్ర బడ్జెట్



**ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అప్పులపైనే ఆధారపడినట్లు ఉందని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామం తన నివాసం నుండి మీడియాతో మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి ఆర్థిక మంత్రి వయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ విధంగా ఉంది అంటే కాకి లెక్కల వలె ఉందన్నారు. నిబద్ధత లేకుండా అటు రైతులకు గాని, జల వనరులకు కానీ కానీ, ఇటు సంక్షేమానికి కానీ నిధులు కేటాయింపులు ఎక్కడ కానరావడం లేదన్నారు. 3.32 లక్షల కోట్లు బడ్జెట్ ను అంకెల గారడీతో మసిబూసి మారేడుగాయి చేసే ప్రయత్నం చేశారని ఎద్దేవ చేశారు. అవి కూడా కేంద్ర ప్రభుత్వం అప్పులు పై ఆధారపడి ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు ఉత్తరాంధ్రకు 469 కోట్లు కేటాయించారు ఈ కేటాయింపులు ఏ ఏ శాఖకు ఎంత అని నిబద్ధత లేకుండా సాంఘిక సంక్షేమానికి అసలు ఆ మాటే ఊసే ఎత్తలేదు ఇలా ఏ రంగంలో చూసుకున్న ఈ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను మసిబూసి మారేడు గా చేసే విధంగా ఉందే తప్ప ఎవరికీ కూడా ఉపయోగకరంగా లేదని ఇటువంటి బడ్జెట్ను నేను ఎప్పుడూ చూడలేదని ప్రజల యోగక్షేమాలను గాలికి వదిలేసి సట్టా సభల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే వాదాల్లో చేసుకోకుండా ఎవరికివారు స్వప్రయోజనాల కోసం జరిగిన సమావేశాల్లో ఎక్కడా కూడా ఈ రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసం గానీ సంక్షేమం కోసం గానీ మాట్లాడిన దాఖలు ఎక్కడ కనబడలేదని చూపు ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికి టైం సరిపోతుందని ఇటువంటి బడ్జెట్ను ప్రవేశపెట్టేటప్పుడు ఈ రాష్ట్ర ప్రజలకు మనం ఏం చేస్తున్నామని మంచి దృఢ సంకల్పంతో పనిచేయాలని ఈ సందర్భంగా బహుజన సమాజ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు అన్నారు

## బుగ్గ మల్లేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని అటవీ ప్రాంతంలో వేల సంవత్సరాల నాటి ఋషుల కాలంలో ప్రతిష్టించిన శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరై ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం ఎంతో మహిమగల దేవుడని ఈ దేవస్థానం అభివృద్ధికి తాను .శాసనసభ్యులుగా పని చేస్తున్న కాలం నుండి అభివృద్ధి చేస్తున్నామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా నిర్వహించామన్నారు ఈ కార్యక్రమాలు మండల టిడిపి కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు దున్న చెన్నయ్య సర్పంచి యామని రామారావు దివ్య రామకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ సూపర్నెంట్ ప్రసాద్ ఆలయ పూజారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## శ్రీ పార్వతి కుండలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దాట్ల




**కాట్రేనికోన ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కుండలేశ్వరుని దర్శించుకున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, బండారు ఏసు, గంగుమళ్ల భద్ర రావు, వంగ దుర్గ బాబు, బండారు ఏసు, పిఎస్ఎన్ రాజు, సూరిబాబు రాజు, మోటే పల్లి శివ, చింతలపూడి బాబి, తదితరులు.

## వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల




**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15.(అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలో గల శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొని, శివనామస్మరణతో ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది...

## గోదావరి దాటేందుకు భక్తుల కష్టాలు, పట్టించుకోని అధికారులు



**బూర్గంపాడు ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మోతే గ్రామం వద్ద భక్తులు గోదావరి నది దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు సరిపడా పడవలను ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం పొందాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాదాపు రెండు గంటల పాటు ప్రజలు నది ఒడ్డులే కూర్చొని, పడవల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. శివాలయ దర్శనం కోసం కుటుంబ సభ్యులతో వచ్చిన మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు వేడెక్కిన ఇసుకపై కష్టాలు పడుతున్న కనీసం సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి నెలకొంటుందని భక్తులు చెప్పారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సరైన వసతులు ఏర్పాటు చేసేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. తక్షణమే అదనపు పడవలు ఏర్పాటు చేసి, భక్తుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సోమేశ్వర ఆలయంలో బీర్ల దంపతుల ప్రత్యేక పూజలు



**ఆలేరు ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల అతి ప్రాచీన సోమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమేశ్వర ఆలయం దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన ఆలయం అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు కృషి నిరంతరం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆలేరు ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో గల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి పర్వదిన వేడుక పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సకుటుంబంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సుజాతలు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నరసింహారెడ్డి సుశీల దేవి ఫౌండేషన్ చైర్మన్, కొల్లూరు సర్పంచ్ జనగాం సుధా శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఉపసర్పంచ్ గాజుల దశరథ యాదవ్, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్రాజు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరే ప్రశాంత్ గౌడ్, సందుల సురేష్ గౌడ్, గ్రామపుర ప్రముఖులు చిత్తూరు శ్రీనివాసాచారి, బ్రహ్మచారి, శ్రీరామ్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న అయిలయ్య




**రాజపేట ఫిబ్రవరి 15.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పుట్టగూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. బోగ్ బండార్ పూజలో పాల్గొన్నారు. ముందుగా ఆయనకు తండా వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బంజారా పాటలకు బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి బంజారా నృత్యాలు చేసి అందరిని అలరించారు. బంజారా సమాజం అభివృద్ధి, ఐక్యత, సేవా భావం వంటి విలువలను సంత్ సేవాలాల్ మహరాజ్ బోధించినట్లు గుర్తు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ఐక్యతక ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ పదవి కోసం ముస్లిం సంఘాల డిమాండ్




**భువనగిరి ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవిని ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని ముస్లిం మత పెద్దలు, ముస్లిం సంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం మున్సిపాలిటీలో ఐదుగురు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లు విజయం సాధించారని చెప్పారు. భువనగిరి మున్సిపాలిటీలో దాదాపు పదివేల మంది ముస్లిం ఓటర్ జనాభా కలిగి ఉన్నారని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ముస్లిం మైనార్టీలు ఒక్కతాటి పైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 14 వార్డులలో ముస్లిం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ఈ విషయాన్ని గుర్తించి ముస్లిం మైనార్టీలకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మైనార్టీ వర్గాలు కృషి చేస్తాయని హామీ ఇచ్చారు....

# గాయపడ్డ విలేకరిని పరామర్శించిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నర్సీపట్నం మారుతి కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చింతపల్లి పాత్రికేయుడు ఏపీయూడబ్ల్యూజే సభ్యుడు నాని బాబును ఆదివారం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి స్వామి ప్రమాదమే గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పటల్ డాక్టర్ మారుతి కృష్ణను కలసి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు అనంతరం చింతపల్లి విలేకరులు సమకూర్చిన నగదను నాని బాబుకు అందజేశారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సతీష్ చింతపల్లి ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యదర్శి సివిఆర్ రిపోర్టర్ రాజు ఎన్టీవీ గాంధీ ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల కిషోర్, దెయ్యల శ్రీను అచ్యుతరామయ్య ప్రసాద్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శివరాత్రి సందర్భంగా వేలంక గ్రామంలో శివాలయాన్ని దర్శించుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వేలంక గ్రామం లో మహాశివరాత్రి సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ వేలంక గ్రామంలోని శివాలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ పవిత్ర దినాన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా, రమేష్ గారు భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ పెద్దలు నాయకులు రమేష్ గారిని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు ఎలుబండి శివ,దోమల గంగాధర గండే బాబులు, కాటికాల నవీన్, యడల అప్పన్నబాబు, ఇంకి పవన్,నేలగిరి చిట్టిబాబు, బేతల భాస్కరరావు, దోమల వెంకట, కాయల మణికంఠ, పాలెం బాబీ, గోకేడ పండు, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు

## చమ్మ చింత ఉత్తర వాహిని లో భక్తులు పుణ్యస్నానాలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి ని పురస్కరించుకొని నాతవరం మండలంలో గల చమ్మచింత ఉత్తర వాహిని వద్ద భక్తులు ఆదివారం పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం చమ్మచింతలో వెలసిన శివుని ఆలయం వద్ద పూజలు అభిషేకములు నిర్వహించి అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు ఎన్నడూ లేని విధంగా నాతవరం ఎస్ఐ వై తారకేశ్వరరావు గారి సౌజన్యంతో పిల్లలను ఆధ్యాత్మిక భావంలో ఉంచేందుకు ఎన్సిసి క్యాంప్ నిర్వహించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసి భక్తులకు తోడ్పడి ఉన్నారు అనంతరం ఆలయం చుట్టూ భక్తి భావాలతో ఉన్న దేవుళ్లను ప్రజలంతా దర్శించుకుని ఆ జ్ఞాపకం పొంది ఉన్నారు నాతవరం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో గల శివాలయం వద్ద కూడా భక్తులు మొక్కులు చెల్లించుకుని అభిషేకములు పూజలు నిర్వహించారు సరుగుడు ప్రాంతంలో గల శివాలయంలో కూడా వేకువజాము నుండి భక్తులు తండోపతండాలుగా విచ్చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు విబి అగ్రహారం లో 500 సంవత్సరాల క్రితం వెలసిన శివాలయానికి భక్తులు విచ్చేసి పూజలు అభిషేకములు నిర్వహించారు నాతవరం మండలంలో మహాశివరాత్రి సందడిగా నెలకొంది మహాశివరాత్రి సందర్భంగా సోమవారం చమ్మ చింత శివాలయం వద్ద కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందున భక్తులు విచ్చేసి స్వామివారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

## మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** జూపాడుబంగ్లా మండలం తుడిచెర్ల గ్రామంలో యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు శ్రీ భ్రమరాంబ సమేత శంకర మల్లేశ్వరస్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవుని యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి,టి.డి.పి మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిద్ధార్థ ఆటో యూనియన్ ఉచిత సేవలు



**కాత్రేనికోన ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోన సిద్ధార్థ ఆటో యూనియన్ ఆదివారం కుండలేశ్వర స్వామి భక్తులకు ఉచిత ఆటో సర్వీస్ ను ప్రారంభించింది. సుమారు 30 ఆటోలను ఇందుకు కేటాయించారు. తాసిల్దార్ కార్యాలయం నుండి కుండలేశ్వర స్వామి ఆలయం వరకు భక్తులను ఉచితంగా చేరవేస్తారు. అనంతరం అటు నుంచి వచ్చే భక్తులను కూడా ఉచితంగా దింపుతారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద వీరు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. సిద్ధార్థ ఆటో యూనియన్ సేవలను పలువురు కొనియాడుతున్నారు.

## అంగన్వాడీ కార్మికురాలి కుటుంబాన్ని అవమానించి, బహిష్కరించడం డబుల్ ఇంజన్ సర్కార్ కు తగునా

ఐఎఫ్టియు...


**ఆలేరు ఫిబ్రవరి 15.(అఖండభూమి న్యూస్):** ఒడిశా రాష్ట్రంలో అంగన్వాడీ కార్మికురాలి కుటుంబాన్ని అవమానించి, బహిష్కరించడం బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ కు తగునా అని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ అన్నారు. కార్మికురాలిని ఇబ్బందులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే దేశ వ్యాప్త ఉద్యోగం చేస్తామని హెచ్చరించారు....

# ఏలేశ్వరంలో మహా శివరాత్రి భక్తులకు బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో "మహా" అన్నదానం ప్రారంభించి అన్నప్రసాద వితరణ చేసిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

పాల్గొన్న నియోజకవర్గ వైసీపీ నాయకులు

సుమారు 3 వేల మందికి పైగా అన్నప్రసాద వితరణ





**ఏలేశ్వరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీలో ఉన్న ఏలేరు నదిలో పవిత్ర స్నానమాచరించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనార్థం ఇచ్చిన భక్తులకు 17వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి వెంకటరమణమ్మ ప్రోత్సాహంతో వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి,మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్,యువ నాయకులు బదిరెడ్డి వెంకన్నబాబు ఆధ్వర్యంలో సుమారు 3 వేల మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ముందుగా బదిరెడ్డి గోవింద్ నివాసానికి వచ్చిన ముద్రగడ గిరిబాబుకి ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేసారు.గత 15 సంవత్సరాలుగా మహాశివరాత్రి సందర్భంగా దర్శనానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు బదిరెడ్డి గోవింద్ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు.పలు సేవా కార్యక్రమాల్లో చేయడంలో ముందుండే గోవింద్ పరువురికి ఆదర్శప్రాయుడన్నారు.ఈ సందర్భంగా ఆయనతో మా బంధం ఎప్పటికి ఇలాగే ఉండాలని కోరుకున్నట్లు గిరిబాబు తెలిపారు.ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి పలువురు వైసీపీ నాయకులు విచ్చేసి ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,దలే కిషోర్,జువ్విన వీర్రాజు,సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్,వాగు బలరాం,చౌదరి రాంబాబు,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్,గౌతు నాగు,గుడాల వెంకటరత్నం,దలే చిట్టిబాబు,వీరంరెడ్డి రామకృష్ణ,సఖిరెడ్డి బుజ్జి,లోగీసు శేఖర్,సిరిపిరపు రాజేష్,భీశెట్టి రాజా,దత్తి రాజా,బుద్ద గణేష్,గొంతిరెడ్డి సతీష్,బంటుపల్లి శ్రవణ్,ఈపి రాము,దలే గంగాధర్,ఉమ్మిడి వెంకటరమణ, రాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా,వేదావతి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష

బడ్జెట్ లో కేటాయింపు లేవి..... సిపిఎం

జిల్లా నాయకులు బి వీరశేఖర్



**దేవనకొండ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆలూరు ,పత్తికొండ నియోజకవర్గం తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీర శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం నాడు వీరశేఖర్ పత్రికా ప్రకటన చేస్తూ ఆలూరు పత్తికొండ నియోజకవర్గం ల కరువుకు శాశ్వత పరిష్కారంగ కేటాయించబడ్డ హంద్రీనీవా, వేదావతి ప్రాజెక్టులు ఏళ్లు గడుస్తున్న పూర్తి కావడంలేదని పాలకుల నిర్లక్ష్య నికి ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సందర్భంగా హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత మాటను మర్చిపోవడం పాలకులకు పరిపాటిగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హంద్రీ నీవా ద్వారా 65 వేల ఎకరాలకు పందికోన రిజర్వాయర్ నుండి సాగునీరు రావాల్సి ఉండగా ప్రధాన కాలువ, పంటకాలవలు నేటి కి అసంపూర్తిగా ఉండటం వలన సాగునీరు ప్రజలకు అందడం లేదని పేర్కొన్నారు . పందికొన రిజర్వాయర్ నుండి సాగు కోసం నిర్దేశించబడిన కాలువలకు వెంటనే పంటకాలు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా పత్తికొండ ఆలూరు నియోజకవర్గం లోని చెరువులకు నీళ్లు మళ్లించాలని ఆయన డిమాండ్ చేశారు,అందుకు బడ్జెట్ కేటాయింపులు జరగాలని కోరారు అదేవిధంగా దేవనకొండ పత్తికొండ మద్దికేర మండలాల్లో ప్రజల డిమాండ్ కు దేవనకొండ మండలం గుండ్లకొండ దగ్గర పత్తికొండ మండలంలో హోసూర్ దగ్గర స్ మద్దికేర మండలంలో బురుజుల దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజానీకానికి మరింత సాగునీరు ఇచ్చేటువంటి అవకాశం ఉందని ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా రైతుల డిమాండ్ ముందుకు సాగడం లేదని విమర్శించారు పంట కాలువ ల నిర్మాణం కొరకు స్లూయిజ్ ఏర్పాటు కొరకు ప్రభుత్వం బడ్జెట్లో సరైన కేటాయింపులు కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు పదేపదే ప్రజలను మోసం చేస్తే అందుకు తగ్గ ఫలితాన్ని అనుభవించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు అదేవిధంగా ఆలూరు నియోజకవర్గం కు వరప్రసాదినీ అయిన వేదావతి ప్రాజెక్టు నిర్మాణం పై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు ప్రతి ఎన్నికల సందర్భంగా హామీగా వాడుకోవడం ప్రజలను మభ్యపెట్టడం అనాదిగా జరుగుతుందని 30 సంవత్సరాల గా ఈ ప్రాజెక్టుకు కేటాయింపులు లేవని ఆయన విమర్శించారు.. అదేవిధంగా వేదవతి సాగునీటి ప్రాజెక్టుకు పదేపదే ఎన్నికల సందర్భంగా శంకుస్థాపనలు చేస్తూ నాయకులు ప్రజలను మోసం చేసే ప్రక్రియ పదేపదే చేపడుతున్నారని విమర్శించారు. హంద్రీనీవా, వేదావతి ప్రాజెక్టు ల పూర్తి కొరకు వెంటనే బడ్జెట్లో కేటాయింపులు కేటాయించాలని లేకపోతే పాలకుల వైఖరిని ప్రజల్లోకి వెళ్లి సిపిఎం పార్టీ ప్రభుత్వాల వైఖరిని ఎండ గడుతుందని ఆయన హెచ్చరించారు సిపిఎం చేసే ఉద్యమాలకు ఆలూరు పత్తికొండ నియోజకవర్గ ప్రజానీకం సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి పెరిగిన భక్తుల రద్దీ

సైబరాబాద్ అమీన్‌పూర్, ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఏర్పాట్లు...

డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్న సైబరాబాద్ పోలీసులు...






**రంగారెడ్డి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్... తెలిపారు.గత ఏడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తుగా ప్రణాళికలో భాగంగా పార్కింగ్ స్థలాలను పెంచడంతో పాటు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించామన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆదివారం స్వయంగా దేవాలయాన్ని సందర్శించి భక్తులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షించారు. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించేందుకు నార్సింగి, బీరంగూడ, కేపీహెచ్‌బీ, అలాగే బౌద్ధ భిక్షువులు తాత్కాలికంగా నివసిస్తున్న ఇస్నాపూర్ ప్రాంతాలను కూడా సందర్శించి సమీక్ష నిర్వహించారు.ఆదివారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. రద్దీని నియంత్రించేందుకు, దర్శనాలు సాఫీగా సాగేందుకు.లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, క్రైమ్స్ టీంలు, షీ టీమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారన్నారు. 50 సీసీ కెమెరాల ద్వారా క్యూలైన్ల పరిస్థితిని, డ్రోన్ల సాయంతో ట్రాఫిక్ కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎక్కడా వాహనాలు నిలిచిపోకుండా ప్రత్యేక బలగాలను మోహరించారన్నారు. రోటేషన్ పద్ధతిలో క్యూలైన్లను క్లియర్ చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. సైబరాబాద్ పోలీసులు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్య తలెత్తకపోవడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతోనే ఈ ప్రక్రియ విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు.

# రాచకొండను ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి...

**సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** రాచకొండను ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆయన తన సతీమణి లక్ష్మితో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గ్రామంలో రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. వెరీ వెరీ స్పెషల్ ఈ సందర్భంగా చారిత్రాత్మక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని చెప్పారు. శైవం విరజిల్లిన ఈ ప్రాంతంలో నాటి చారిత్రాత్మక, ఆధ్యాత్మిక శోభను తిరిగి తీసుకురావడానికి శాశక్తుల కృషి చేస్తానని చెప్పారు. భవిష్యత్తులో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## భక్తులకు పండ్లను పంపిణీ చేసిన కౌన్సిలర్ లావణ్య




**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి భక్తులకు ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గుండ్లపల్లి లో గల శివాలయం వద్ద ఏడవ వార్డు కౌన్సిలర్ పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్ పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరె శివకుమార్, కోల వెంకటేష్, దూసరి రాజు, గుండ్లపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు....

# రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి




**మేడ్చల్ ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కీసరగుట్ట లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ని ఆదివారన్నాడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కీసర రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం వేలాది భక్తులను ఆకర్షించే ప్రాచీన, పుణ్యక్షేత్రం అని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు సౌకర్యవంతమైన రవాణా ఏర్పాట్లు చేసేందుకు రోడ్డు మార్గాలను మెరుగుపరుస్తున్నామని అన్నారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో హ్యాం మోడల్ ద్వారా పలు ప్రధాన రహదాలను నిర్మించనున్నట్లు వివరించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు నెట్వర్క్ ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. హైదరాబాదు నుండి శ్రీశైలం మల్లన్న దర్శించుకునేందుకు భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు ఘాటు రోడ్డులో తెలివితేటడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మంత్రి స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు....

## సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అయిలయ్య



**బచ్చన్నపేట ఫిబ్రవరి 15.(అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో గల సిద్దుల గుట్టలో స్వయంభు సిద్దేశ్వర స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల నడుమ ప్రత్యేక ఆశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలు సమర్పించారు. భక్తుల శ్రేయస్సు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.....

# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

మద్దికుంట బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ..

భక్తుల సౌకర్యం, భద్రతే మా ప్రధాన లక్ష్యం -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్);** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామంలోని బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గ రామేశ్వర లింగ ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్పీ సంప్రదాయబద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అలాగే, తాడువాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంది. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి-సంక్షేమాల 'డబుల్ ఇంజిన్' బడ్జెట్: కూటమి సర్కార్‌పై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రశంసల జల్లు

రూ. 3,32,205 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ కచ్చితంగా ఖర్చు చేసి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తాం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట, ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అద్భుతమని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కొనియాడారు. ఆదివారం స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఆయన పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రూ. 3,32,205 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ అటు మౌలిక సదుపాయాల కల్పనను, ఇటు పేదల సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ ఒక చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు. సామాన్యుడి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 11 మంది సభ్యులతో 11వ తేదీన 11 నిమిషాలు మాత్రమే ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై కాకుండా తమకు ప్రతిపక్ష హోదా కావాలని అడగడం చిన్నపిల్లలు ఆటలో అరటిపండు మాదిరిగా ఉందని ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలని మిమ్మల్ని ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా చేశారని గుర్తించుకోవాలని అన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి జోన్ 1 లో ఉన్న మన ప్రాంతానికి 28 వేల కోట్లు కేటాయించి శ్రీకాకుళం నుండి తూర్పుగోదావరి జిల్లా వరకు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం చూపిన ప్రత్యేక శ్రద్ధను ఆయన ప్రశంసించారు. గత ఏడాది పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ. 18,848 కోట్లు కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని ఏకంగా రూ. 22,942 కోట్లకు పెంచడం ద్వారా పల్లెల రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ముఖ్యంగా జన వనరుల శాఖకు 28వేల కోట్లు రూపాయల కేటాయించి రాష్ట్రంలో అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేసే లక్ష్యంతో ఉన్నారని ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు 91% పూర్తి చేసుకోవడం జరిగిందని నూటికి నూరు శాతం చంద్రబాబు నేతృత్వంలోనే పూర్తవుతుందని అన్నారు. మన ప్రాంతంలో తాళ్లూరు లిఫ్ట్ కు 52 కోట్ల రూపాయలు మంజూరై ఉన్నాయని తొందరలోనే శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ అభివృద్ధి శాఖకు అధిక శాతం నిధులు కేటాయించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, గ్రామీణ రోడ్లు పూర్తి చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజా ఆరోగ్యం, సామాజిక భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడలేదని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించాలనే సంకల్పంతో 'జల జీవన్ మిషన్'కు నిధులను రూ. 4,000 కోట్లకు పెంచడం ద్వారా మహిళల కష్టాలను తీర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అదేవిధంగా, నిరుపేదలైన వృద్ధులు, వితంతువులకు కొండంత అండగా నిలిచే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల కోసం రూ. 27,719 కోట్లు కేటాయించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకుందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి భారీ లక్ష్యాలతో పాటు, ఎన్నికల హామీలైన 'సూపర్ సిక్స్' పథకాలకు నిధుల కేటాయింపు ద్వారా ప్రభుత్వం తన విశ్వసనీయతను నిలబెట్టుకుందని, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప య్యావుల కేశవ్ కి, అచ్చం నాయుడు కి ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథంలో నడిపిస్తామని నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆత్మ చైర్మన్ పైడిపాల సూరిబాబు, పిల్లా చంటిబాబు, అనుకుల శ్రీకాంత్, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీల మహేష్, వైబోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, దాసరి సీతారామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం : ప్రత్తిపాటి

కూటమి పాలనలో భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణ.

కోటప్పకొండ త్రికోటేశ్వరునిపై భక్తులకు అచంచలమైన నమ్మకం.. విశ్వాసం.

రాష్ట్ర బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది.

మంత్రి లోకేశ్ వినూత్న ఆలోచనా ధృక్పథంతో, భవిష్యత్ లో ఉద్యోగాల వెల్లువ.

ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం..ఆలోచనలే రాష్ట్రానికి గొప్ప ఆర్థిక వనరులు.

కోటప్పకొండ త్రికోటేశ్వరుని సకుటుంబంగా దర్శించుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట పట్టణం మొదలు కొండ దిగువ వరకు పలుచోట్ల అన్నదాన శిబిరాలు ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నవితరణ చేసిన ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కోటప్పకొండ త్రికోటేశ్వరుని భక్తులకు అచంచలమైన నమ్మకం, విశ్వాసం ఉన్నాయని, ఆ క్రమంలోనే లక్షలాది భక్తులు మహా శివరాత్రి నాడు స్వామి వారి దర్శనానికి విచ్చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ ఒకే సర్క్యూట్ పరిధిలోకి తెచ్చి, టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. ప్రియతమ నాయకుడి లక్ష్యం తప్పకుండా నెరవేరుతుందని, దాంతో పర్యాటకుల ఆకర్షణలో రాష్ట్రం.. దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆయన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి సతీమణి వెంకట కుమారి గారితో కలిసి వెళ్లిన ప్రత్తిపాటికి.. ఆలయ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. కోటయ్యస్వామి దర్శనానంతరం అర్చకులు ప్రత్తిపాటికి వేదాశ్వీరచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. స్వామి దర్శనానంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

### భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణ

కూటమిప్రభుత్వంలో సర్వమత సమానత్వం ఉప్పొంగుతోందని, అన్ని మతాల ప్రజలు సంతోషంగా తమ ఆచారవ్యవహారాలు, పండుగలు జరుపుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఎక్కడా కూడా భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ఆలయాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. కోటప్పకొండకు వచ్చే మార్గంలో శివరాత్రి సందర్భంగా పలుచోట్ల ఇతర మతాల వారు కూడా అన్నదాన శిబిరాలు, మజ్జిగ..మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది భక్తుల ఆకలిదప్పులు తీరుస్తున్నారని, ఇది నిజంగా ఎంతో గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శైవక్షేత్రాలన్నీ శోభాయమానంగా కోట్లమంది భక్తుల కేరింతలు, ఉత్సాహంతో కళకళలాడుతున్నాయన్నారు.

### 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్...

కూటమి ప్రభుత్వం ప్రకటించిన 2026–27 బడ్జెట్ రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు తప్పక నెరవేర్చేలా ఉందని, అన్నివర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమప్రాధాన్యం కల్పించారని ప్రత్తిపాటి తెలియచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమంతో పాటు.. రైతులు, యువత, మహిళల ఆశల సాకారానికి బడ్జెట్ తప్పకుండా దోహదపడుతుందన్నారు. అమరావతి, పోలవరం సంపూర్తితో పాటు.. ఎన్నికల మేనిఫెస్టో అమలుకు బడ్జెట్ ఉపకరిస్తుందని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. 15 ఏళ్ల పాటు కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే పేదరికం లేని సమాజం.. ప్రజలు కలలు గంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ తప్పకుండా సాకారమవుతుందన్నారు.

### యువతకోసం ఉద్యోగాలే ఎదురుచూస్తాయి...

విద్య, ఐటీ శాఖల మంత్రి, యువనేత లోకేశ్ వినూత్న ఆలోచనా ధృక్పథంతో విద్యారంగలో విప్లవాత్మక సంస్కరణలు ప్రారంభించారన్నారు. వాటి ఫలితంగా భవిష్యత్ లో యువతకోసం ఉద్యోగాలు వెల్లువలా వస్తాయని, నేటి విద్యార్థులు..రేపటి యువకులుగా మారే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురుచూసే పరిస్థితులు వస్తాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో మంత్రి లోకేశ్ పాదరసంలా స్పందిస్తూ... వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, దానివల్లే రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో జాతీయస్థాయిలోనే అగ్రస్థానంలో నిలుస్తోందన్నారు.

### అన్నదాన శిబిరాలు, విద్యుత్ ప్రభలు ప్రారంభించిన ప్రత్తిపాటి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో కోటప్పకొండకు భక్తులను తరలించేందుకు ఏర్పాటు చేసిన 150 ప్రత్యేక బస్సులను పట్టణంలోని అడ్డరోడ్డు వద్ద ప్రత్తిపాటి ఉదయం ప్రారంభించారు. అనంతరం పట్టణంతో పాటు.. కోటప్పకొండ వెళ్లే మార్గంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాల్ని ఆయన ప్రారంభించి, స్వయంగా భక్తులకు అన్నవితరణ చేశారు. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు కోటప్పకొండ వెళ్ళే దారిలో శివుడి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసిన అనంతరం కాకతీయ సేవా సంఘం, శాలివాహన సంఘం, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, పాడురంగరావు మిత్ర మండలి, మల్లెల రాజేష్ నాయుడు ఫౌండేషన్, తేలప్రోలు రామ్మూర్తి ఆధ్వర్యంలో, కాపు సంఘం, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ, రాజా రమేష్ ఆధ్వర్యంలో, అచ్చుకోల విజయ భాస్కర్ మిత్ర మండలి, రాధ రంగ మిత్ర మండలి, కరణం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, శివ వెల్డింగ్ వర్క్, పురుషోత్తమపట్నం నందు 30వ వార్డు నాయకులు మొహిద్దీన్ ఆధ్వర్యంలో, పురుషోత్తమపట్నం వాసుదేవ్ ఆధ్వర్యంలో, పోతవరం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో, కోటప్పకొండ లో కాకతీయ కమ్మ సత్రం, జి.డి.సి.సి. బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. కోటప్పకొండలో బాలాజీ అగ్రికల్చర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాల్ ప్రారంభం చేశారు.

## ఘనంగా శబ్దీపూర్ తాండాలో 287 జయంతి ఉత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్ );** కామారెడ్డి జిల్లా శబ్దిపూర్ తాండ లో సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని ఘనంగా నిర్వహించారు. తండలో భక్తి శ్రద్ధతో ఆలయంలో పూజలు చేసి ఊరేగింపు సేవాలాల్ మహారాజ్ ఫోటోతో ట్రాక్టర్ పై పెట్టి డీజేతో నృత్యములు చేశారు. ఆడపడుచులు మ ఊరి గ్రామ పెద్దలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోపయ్య, కర్బరి గంగారం నాయక్, ఆలయ చైర్మన్ సేవ్య నాయక్ , తాండ సర్పంచ్ సీతారాం ,ఉప సర్పంచ్ రవీందర్ ,ఎక్స్ సర్పంచ్ లక్ష్మణ్ ,ఆలయ పూజారి లాలు ,గ్రామ పెద్దలు బి రాజు , గ్రామ పెద్దలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## నేడే స్వర్ణగిరి గిరి ప్రదక్షణ....



**భువనగిరి ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని నేడు ఉదయం 6:30 నిమిషాలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్వర్ణగిరి దేవస్థానం తెలంగాణ యాదాద్రి తిరుమల నిర్వాహకులు కోరారు....

## శివ నామస్మరణాలతో మార్మోగిన ఆలయాలు





**రాజపేట ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. శివనామస్మరణలతో ఆలయాలు మారుమోగాయి. వేకువ జాము నుండి అర్ధరాత్రి లింగోద్భావం వరకు భక్తులు బారులు తీరి శివయ్యకు అభిషేక, అష్టోత్తర పూజలు నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు సాంప్రదాయ దృశ్యతో స్వయంగా పరమశివుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకం జరిపారు. అనంతరం శ్రీ స్వామివారికి పూలమాలతో విశేష అలంకరణ చేసి, భజన సంకీర్తనలు ఆలపించి, స్వామివారిని కొలిచారు. పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చనివేయుదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై శ్రీమన్నారాయణ భక్త బృందం పూజల్లో పాల్గొని స్వామి వారికి సేవలు చేశారు. సింగారం శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. చల్లూరు శివాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. గురువారం శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

## జైన మందిరం వద్ద టాంగా ( గుర్రాపు బండి) నడిపి సందడి చేసిన బీర్ల





**ఆలేరు ఫిబ్రవరి 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని పురాతన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య తన సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితతో పాటు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటూ, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడు రైల్వే శివయ్యను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి, స్వామివారి ఆశీస్సులను అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. అనంతరం ఆలయం సమీపంలోని జైన మందిరం వద్ద టాంగా ( గుర్రాపు బండి) నడిపి బీర్ల అయిలయ్య దంపతులు సందడి చేశారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జైన మందిరం సమీపంలో టంగా నడుపుతూ సందడి చేశారు. స్థానికులతో కలసి స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ఆయన ఆప్యాయంగా గడిపారు. టంగా ఎక్కి స్వయంగా నడిపిన ఆయనను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నాయకుడు తమ మధ్య సాధారణ వ్యక్తిలా కలిసిమెలిసి ఉండడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ తమ అభినందనలు తెలిపారు....

## ఘనంగా సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**గండీడ్ . ఫిబ్రవరి 15. అఖండ భూమి న్యూస్ :** బంజారా ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంతు సద్గురు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం చెన్నాయ పల్లి తండా గ్రామానికి చెందిన బంజారాలు శోభ యాత్రలు నిర్వహించి సాంస్కృతిక నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి మాట్లాడుతూ యువత సేవాలాల్ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, చెడు మార్గంలో వెళ్లకుండా, భక్తి భావంతో మెలగాలని, ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నాయ పల్లి తండా సర్పంచ్ దశరథ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,గుముడాల చెన్నయ్య, లక్ష్మణ్ నాయక్,రమేష్ నాయక్, రామ్ నాయక్, మద్దూర్ వెంకటయ్య, ముదిరేసి అంజనేయులు, దుర్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గత 10 ఏళ్ల లో పట్టించుకోలేదు ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీసం ఇప్పుడైనా మాకు రోడ్డు వేస్తారా

ఓట్లకోసం హామీలిస్తారు గెలిచాక మరిచిపితారు మా సమస్యలు పట్టించుకోరు.





కాశి పేట ఫిబ్రవరి 15 అఖండ భూమి న్యూస్ : మంచిర్యాల జిల్లా, బెల్లపల్లి నియోజకవర్గం, కాశి పేట మండల కేంద్రం లోని, గ్రామపంచాయతీ ప్రధాన రహదారి లో గుంతలు పడి ప్రమాదకరంగా వున్నా చూసి చూడనట్లు పోతున్నారు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరి ఈ సమస్యను పట్టించుకునేదేవరు. దయచేసి మాకు రోడ్డు వేసి ప్రమాదల నుండి, పర్యావరణ సమస్య నుండి ప్రజలను కాపాడండి అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వున్నా ప్రభుత్వం ఈ సమస్య గురించి పట్టించుకోలేదు. కనీసం ప్రస్తుతం వున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పట్టించుకోని మాకు రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అఖండ భూమి
సోమవారం 16-02-2026

## ఇర్రిపాక శివ కేశవుల ఆలయానికి పోటెత్తిన భక్తులు

శివరాత్రి సందర్భంగాభక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం శివ కేశవుల క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులతో కిటకటలాడింది. రాత్రి నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనానికి బారులు తీరారు. జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ శివ కేశవులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏలేరు నదిలో పుణ్య స్థానాల ఆశ్రయించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ద్వాదశ జ్యోతిర్లింగాలను భక్తులు తమ స్వహస్తాలతో అభిషేకించి తన్మయత్వం పొందారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ధర్మకర్త, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొన్ననే శ్రీనివాస కళ్యాణం, సత్య దేవుడి కళ్యాణం, శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడంతో కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఆలయానికి ఎంతో పాచుర్యం పొంది శివరాత్రి పర్వతరం సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చి శివ కేసులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం రాత్రి 10:00 నుండి లింగోద్భవ కాల అభిషేకాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ తెలియజేశారు.

## ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ఆరా ఫౌండేషన్ ఫౌండర్ ఆరా మస్తాన్...




**చిలకలూరిపేట ఫిబ్రవరి 15( అఖండ భూమి న్యూస్ ):** మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ తిరుణాల సందర్భంగా ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట నుండి కోటప్పకొండకు 20 కిలోమీటర్ల దూరంలో వచ్చే భక్తులకు, ప్రబల నిర్వాహకులకు, పోలీసు వారికి ,ఆర్టీసీ వారికి ,సర్వ భక్త జనులకు అందరికీ మూడు రోజులపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎప్పటి లాగే ఈ ఏడాది కూడా చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆరా ఫౌండేషన్,ఫౌండర్ ఆరా మస్తాన్ మీడియా సమావేశంలో వెల్లడించారు,

**12 సంవత్సరాలుగా అన్నదానం..**

ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మా గ్రామ ప్రజలు ,మా స్నేహితులు ,పట్టణ ప్రజల ఈ కార్యక్రమంలో పాల్గొని లక్షల మంది భక్తుల ఆకలి తీర్చడానికి ఆరా ఫౌండేషన్ పని చేస్తూ ఉంటుందనీ అన్నారు, ఇలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వచ్చే భక్తులకు ఆరా ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల కోసం నిర్వహిస్తూనే ఉంటుందని ఆరా మస్తాన్. స్పష్టం చేశారు

## శ్రీ మిధున వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా జరిగింది

స్వయం కృషితోనే ఉజ్వల భవిష్యత్తు: శ్రీ మిధున కళాశాల చైర్మన్ చేదూరి రాజేష్



**యర్రగొండపాలెం,అఖండ భూమి. ఫిబ్రవరి 15:** స్థానిక శ్రీ మిధున వొకేషనల్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం (ఫేర్‌వెల్ పార్టీ) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ చేదూరి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:విద్యార్థులు తమ కెరీర్‌ను తామే స్వయంగా నిర్మించుకోవడం (ఝుతీవవతీ ూవశ్రీట-దీబఱశ్రీ౧) ఎంతో ముఖ్యమని ఉద్ఘాటించారు. "నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీలు మాత్రమే సరిపోవు, నైపుణ్యాలను పెంపొందించుకుని సొంతంగా ఎదిగే సత్తా చాటాలి" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**దొండపాటి రవి :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.చింతగుంట్ల ప్రదీప్ : వొకేషనల్ విద్య ద్వారా లభించే ఉపాధి అవకాశాలను వివరించి, విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు.షేక్ కరిష్మా మేడమ్: లక్ష్య సాధనలో పట్టుదల ఉండాలని, ప్రతి విద్యార్థి ఒక రోల్ మోడల్‌గా ఎదగాలని కోరారు.

**స్టీవ్ విన్ వుడ్ :** విదేశీ విద్య మరియు ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పిస్తూ, నిరంతర అభ్యాసమే విజయానికి సూత్రమని తెలిపారు.ఈ వేడుకలో జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## AP మాజీ డిజిపి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ డైరీ ఆవిష్కరణ.



**మార్కాపురం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం రోజు ఉదయం విజయవాడలోని మొగల్రాజపురం లో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరణ. డైరీ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా డా. జీ.పూర్ణచంద్రరావు ముఖ్య అతిధి గా పాల్గొని డైరీ ఆవిష్కరించి రజక పేద విద్యార్థిని, విద్యార్థుల కోసం శంకర్ చేస్తున్న కార్యక్రమాలు చాలా మంది పేద విద్యార్థులు కు ఉపయోగపడతాయని, విద్యాపరశీగ చేస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని ఆయన ప్రశంసించారు, తల్లి దండ్రులు లేని విద్యార్థినిలు విద్యారులకి వారి ఉన్నతమైన చదువులకి ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్, గుంటూరు జిల్లా మాజీ కలెక్టర్ శ్యాముల్, ూూ యాూజ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు , పొనుగుపాటి శ్రీనివాసరావు, పోతురాజు,వెంకటేశ్వర్లు, పరంజ్యోతి, వాసు, లక్ష్మి, నాగలక్ష్మి, విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా గురజాల లోని దైద గ్రామంలో అమరలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చే సమయంలో ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ జానీ భాష ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆ కార్యకర్తకు నేరుగా కలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు ఎప్పుడూ అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు దీంతో జానీ భాషా కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు ఎప్పుడు మీ కుటుంబానికి ఇబ్బంది వచ్చిన తనకు వెంటనే కలవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు

# ఏడాదిలో ముస్లిం మైనారిటీ బాలికల విద్యాలయం అందుబాటులోకి తెస్తాం: ప్రత్తిపాటి

మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతిలో కూటమిప్రభుత్వం రాజీపడదు.

గత ప్రభుత్వం మైనారిటీల ఓట్లు దండుకొని వారికి అన్యాయం చేసింది.

రూ.30 లక్షలతో చేపట్టిన ముస్లిం కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని వారే కాకుండా, చుట్టుపక్కల నియోజకవర్గాల్లోని ముస్లిం మైనారిటీ బాలికల విద్యకోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేయనున్నట్టు, ఏడాదిలో దాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని సుభానీ నగర్ లో ఉన్న ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను ఆయన కూటమినాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**బాలికల విద్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం**

నియోజకవర్గంలోని ముస్లిం బాలికల విద్య, వసతికోసం 2015లో టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన మైనారిటీ విద్యాలయం నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. మైనారిటీల ఓట్లు దండుకొని ఆ వర్గానికి గత పాలకులు తీవ్ర అన్యాయం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికా విద్యాలయాన్ని ఏడాదిలో పూర్తయ్యేలా చూస్తామని, దాని నిర్మాణంపై ఇప్పటికే మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ తో మాట్లాడటం జరిగిందని ప్రత్తిపాటి తెలియచేశారు. కూటమిప్రభుత్వం మైనారిటీ సంక్షేమలో రాజీపడదని, వారి అభ్యున్నతి, రక్షణకు కట్టుబడి ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు.

**పేద మైనారిటీ కుటుంబాలకు అండగా నిలవాలి...**

రూ.30 లక్షలతో చేపట్టిన ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ మరమ్మతులు పూర్తై అందుబాటులోకి వచ్చాక, పై అంతస్తు నిర్మాణంపై దృష్టి సారిద్దామని ప్రత్తిపాటి మైనారిటీ నేతలకు సూచించారు. మైనారిటీలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ముస్లిం పెద్దలు, నాయకులు కలిసి మెలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. బాగా స్థిరపడిన, ధనవంతులైన ముస్లింలు తమ వర్గంలోని పేద మైనారిటీ కుటుంబాలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి సూచించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించాలని, మున్సిపల్ ఛైర్మన్ రఫాని ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారని, ఆయన చొరవతో ఇప్పటికి పనులు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి, మాజీ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు జమాల్ బాషా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, వివిధ విభాగాల నాయకులు, వార్డు ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో "మహా" అన్నదానం

దాతల సహకారంతో 15 వేల మందికి పైగా అన్నప్రసాద వితరణ




**సామర్లకోట ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా సామర్లకోటలో పంచారామ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దర్శనానికి విచ్చేసిన భక్తులకు సామర్లకోట వాసవి యూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వరుసగా 23వ ఏటా సుమారు 15 వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్,కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్,ఆలయ చైర్మన్ కంటే బాబు,ఈవో బళ్ల నీలకంఠం తదితరులు హాజరయ్యారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సామర్లకోట కిరాణా యూనియన్ సభ్యులు సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో వాసవి యూత్ సభ్యులు కుసుమంచి బాబీ, కంచర్ల రాజు, నేతి శేఖర్, ముమ్మిడివరపు ప్రసాద్, కంచర్ల కొండ, కంచర్ల మురళి, దొంతుల శ్రీను, నేతి కిషోర్, కందుకూరి భద్రరావు, గ్రంధి వెంకన్న, నేతి సాయి, బండారు కిరణ్, పేకెటి రమేష్, కంచర్ల నాగేశ్వరరావు, కుసుమంచి శ్యామ్, నేతి లక్ష్మీనారాయణ, గ్రంధి శ్రీనివాసు, ఆత్మూరి నాని, కంచర్ల వరుణ్, కంచర్ల రమేష్, కటకం సూరిబాబు, నేతి శివ, చోడిశెట్టి నవీన్, వాసవి యూత్ సభ్యులు, మహిళా కిట్టి సభ్యులు పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు

## మత్స్యాపురం జంక్షన్ వద్ద టన్ను గంజాయి పట్టివేత.



**జి.మాడుగుల, ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని మత్స్యాపురం జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన సాధారణ వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. తేదీ 14.02.2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన ూ= 10 ఖ 0155 నంబరు గల మహీంద్రా బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా,ూఎజ సంచుల్లో ప్యాక్ చేసిన సుమారు 1000 కిలోల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు గంజాయి సరుకు, వాహనం తో పాటు మూడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పాడేరు డీఎస్పీ ఆర్. అభిషేక్ వెల్లడించారు. సంఘటన స్థలంలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా, వాహనం డ్రైవర్‌గా ఉన్న మరో నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై జి.మాడుగుల పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 07/2026గా కేసు నమోదు చేసి, ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్లు 20(ఎ)(ఱఱ)(ప), 25 తీ/ష 8(ప) కింద విచారణ చేపట్టారు. దీని విలువా కోటి రూపాయలు ఉంటుందని అంచనా.ప్రాథమిక దర్యాప్తులో పొరుగు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అంతర్గత మార్గాల ద్వారా ఈ నిషేధిత సరుకును తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం ఆరుగురు నిందితుల్లో నలుగురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందినవారు, ఒకరు అనకాపల్లి జిల్లాకు చెందినవారు కాగా, మరొకరు ఒడిశా రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టడంతో పాటు, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న విస్తృత నెట్‌వర్క్‌ను వెలికితీయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ మత్తు పదార్థాల రవాణా అడ్డుకట్టపడినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిడుతూర్ మండలంలోని పలు గ్రామాలను పరిశీలించిన బూత్ అబ్జర్వర్ జి.నాగముని..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గంలోని మిడుతూరు మండలం చౌట్కూరు,గుడిపాడు గ్రామలలో 33,34 బూత్ లను నందికొట్కూరు నియోజకవర్గం బూత్ అబ్జర్వర్ జి.నాగముని ముఖ్య అతిథిగా పాల్గొని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఏ.పీ ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమం,అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించడం జరిగినది.డోర్ టు డోర్ తిరిగి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఆ గ్రామాలలో ఉన్న సమస్యలను గురించి ఆయన పార్టీ దృష్టికి తీసుకొని పోతానని అన్నారు.తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.టీ.డీ.పీ నియోజకవర్గ నాయకులు ఇంతియాజ్ భాష,చౌట్కూరు గోకారి,గుడిపాడు టి.డి.పి నాయకులు గ్రామాలలోని బూత్ గురించి ఆయనకు తెలియజేయడం జరిగింది.తెలుగు దేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన దిశా,నిర్దేశ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు దేశం రుణపడి ఉంది

- ఇంపాక్ట్ రీజియన్ 4 ఆధ్వర్యంలో బ్లాక్ డే ర్యాలీ

- విశాఖ ఆర్కే బీచ్ రోడ్లో ర్యాలీ

- ఉత్సాహంగా పాల్గొన్న ఇంపాక్ట్ ట్రైనర్లు, యువకులు, మహిళలు చిన్నారులు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పుల్వామా లో 2019 ఫిబ్రవరి 14న భారత జవాన్లపై ఉగ్రవాదులు దాడి చేసిన రోజున బ్లాక్ డే పాటిస్తున్న నేపథ్యంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 4 విశాఖపట్నం ఆధ్వర్యంలో బ్లాక్ డే ర్యాలీ నిర్వహించారు. ఆర్కే బీచ్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఇంపాక్ట్ కుటుంబ సభ్యులతో పాటు, పలువురు క్రీడాకారులు, యువకులు, మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. చిన్నారులు సైతం ఈ ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో తమను భాగస్వామ్యం చేసినందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ సి ఐ రీజియన్ 4 అధ్యక్షులు పల్లంటి చిరంజీవి మాట్లాడుతూ..... పుల్వామా ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన 40 మంది జవాన్లకు నివాళులర్పించేందుకు బ్లాక్ డే ర్యాలీని నిర్వహించడం జరిగిందని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ జవాన్ కు, కిసాన్ కు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో దేశభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఇంపాక్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన రీజియన్ ఆరు అధ్యక్షులు కె రాజేష్ బాబు మాట్లాడుతూ... దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేస్తున్న జవాన్ల రుణం తీర్చుకోలేనిదని అన్నారు.ఇంపాక్ట్ ట్రైనర్లు సీకే బాబు, సమీర్జా , పలువురు మహిళలు, యువకులు మాట్లాడుతూ... దేశంలో ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షులు కె మాధవి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్ వి ఆర్ తమ సహకారాన్ని అందించారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ చేత "గోర్ బంజారా లిపి" పుస్తకావిష్కరణ.



**తుగ్గలి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలం గుండాల తాండాకు చెందిన వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కేంద్ర మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డా. ఎన్. రాజేంద్ర నాయక్ (ఏఆర్ఎస్) రచించిన "గోర్ బంజారా లిపి" పుస్తకాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్ గుత్తి సమీపంలో సేవాలాల్ సేవా గడ్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సేవా గడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ బంజారా భాషకు ప్రత్యేక లిపిని రూపొందించడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ఇప్పటి వరకు బంజారాలకు ప్రత్యేక లిపి లేదనే అభిప్రాయానికి ఈ గ్రంథం ద్వారా సమాధానం లభించిందన్నారు. ఈ లిపి భవిష్యత్ తరాలకు దారిదీపమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డా. ఎన్. రాజేంద్ర నాయక్ మాట్లాడుతూ బంజారా భాషను ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఈ లిపిని ఎలా బోధించాలనే అంశాలను కూడా పుస్తకంలో వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సమాజానికి చెందిన పలువురు విశ్రాంత ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో సామంతుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో "పులిహోర" ప్రసాద వితరణ

ప్రారంభించి ప్రసాద వితరణ చేసిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు




**ఏలేశ్వరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేరు నది తీరంలో పవిత్ర స్నానమాచరించి శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు 12వ వార్డు కౌన్సిలర్ సామంతుల హైమావతి సూర్యకుమార్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై పులిహోర ప్రసాద పంపిణీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసాద వితరణ చేశారు.పరమశివుడిని దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులకు ఆకలిని తీర్చడానికి సామంతుల సూర్య కుమార్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర రాంబాబు,పైల విజయ్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

అఖండ భూమి

సోమవారం 16-02-2026

# శ్రీశైలంలో ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

తెల్లవారుజామున 2.20 గంటలకు మొదటి దర్శనం ప్రారంభం

భక్తులకు సమగ్ర సదుపాయాలు - 2.50 లక్షల మంది క్షేత్రంలో

పాగాలంకరణకు 7 నుండి 8 వేల మందికి అనుమతి







**శ్రీశైలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినాన తెల్లవారుజామున 2.20 గంటల నుంచే మొదటి దర్శనం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా జాయింట్ కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. స్వామివారు, అమ్మవార్ల దర్శనార్థం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, భక్తుల రద్దీ, మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తుల రాక నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా తలెత్తకుండా సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్ల దర్శనం సంతృప్తికరంగా చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యూ లైన్లలోని చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, క్యూ లైన్లలో ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి తక్షణ వైద్య సహాయం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పాగాలంకరణ కార్యక్రమానికి దాదాపు 7 నుండి 8 వేల మంది భక్తులను అనుమతించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా శివదీక్షాపరులతో పాటు ఇతర భక్తులకు కూడా అవకాశమివ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. భక్తులందరూ శివనామ స్మరణతో, సమయపాలన పాటిస్తూ దర్శనం చేసుకుని నిండు ఆయురారోగ్యాలతో స్వగ్రామాలకు చేరుకోవాలని జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ ఆకాంక్షించారు. శ్రీశైల క్షేత్రంలో ఒక్కరోజు నిద్రిస్తే అనేక యుగాల పుణ్యఫలం లభిస్తుందని విశ్వాసంతో దాదాపు 2.50 లక్షల మంది భక్తులు ప్రస్తుతం క్షేత్రంలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 30 పడకల ఆసుపత్రి, 7 అత్యవసర అంబులెన్సులు విస్తృత తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలు, 30 నీటి ట్యాంకుల ద్వారా టాయిలెట్లకు నిరంతర నీటి సరఫరా అదేవిధంగా 46 కిలోమీటర్ల కాలినడక పాదయాత్ర మార్గంలో గుర్తించిన 13 ప్రదేశాల్లో తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, టాయిలెట్లు, వైద్య సహాయం, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఎక్కువసేపు ఎండలో నిల్చోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన పేద రైతు కు ఆర్థిక సహాయం చేసిన గిడ్డయ్య గౌడ్, ప్రభాకర్ గౌడ్



**దేవనకొండ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా,దేవనకొండ మండలం, కరివేముల గ్రామంలో ఈరోజు ఉదయం నిరుపేద కూలీ మాదిగ రంగనాయకులు యొక్క పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోవడంతో, ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులు, బట్టలు, బీరువాలో ఉన్న 50000 నగదు వేసుకునే బట్టలు బంగారు వెండి నగలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపుగా 3 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు రైతు కంటతడి పెట్టారు. రోజువారి వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈ రైతుకు భారీగా నష్టపోయిందని గ్రామ ప్రజలందరూ చాలా విచారిస్తున్నారు. ఇదే గ్రామంలో నివసిస్తున్న మాజీ సర్పంచ్ గిడ్డయ్య గౌడ్ మరియు వారి తమ్ముడు ఆ రైతుకు తమ వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి రైతుకు అండగా ఉంటామని తమ వంతు మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ వెంకట్ రాముడు, చంద్ర, తెలుగు వన్నూరప్ప, బోయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్





**శ్రీశైలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్ల నేపథ్యంలో స్వామివారు, అమ్మవార్ల దర్శనానికి ఏర్పాటుచేసిన క్యూ లైన్లను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా దర్శనం జరిగేలా అధికారులకు అవసరమైన సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి క్యూ లైన్ల నిర్వహణ, భక్తులకు అందిస్తున్న తాగునీరు, భద్రతా మరియు ఇతర సదుపాయాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

## శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రభోత్సవం









**శ్రీశైలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ సాయంత్రం శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు పలు రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరుగుతుంది అదే విధంగా ప్రభోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయనృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, డమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలు ప్రభోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయు.

## 15 వేల మంది భక్తులకు మహా ప్రసాదాలు అందజేసిన కర్పూరపు వెంకటేష్



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా మాచవరం మండలం మొర్జంపాడు లోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు సుమారు 15 వేల మందికి ఉచిత ప్రసాదాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కర్పూరపు ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తాము ఈ దేవస్థానంలో భక్తులకు మహా ప్రసాదాలతో పాటు వివిధ రకాల పండ్ల రసాలను మినరల్ వాటర్ ను పంపిణీ చేస్తున్నామన్నారు. స్వామివారి దయతోనే స్వామి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని కర్పూరపు వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు మండాది హరినాథ్ బ్రదర్స్ లాంచనంగా ప్రారంభించారు

## పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉచిత చల్లటి మజ్జిగ పంపిణీ



**మాచవరం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పంచాయతీరాజ్ శాఖ వారి ఆధ్వర్యంలో మొర్జంపాడు సమీపంలోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మరియు ఈవోపీఆర్డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు వేలాదిగా పాల్గొన్నారు అని అందరికీ అందుబాటులో ఈ మజ్జిగన పంపిణీ గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామన్నారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఈ మజ్జిగను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపర్నెంట్ ప్రసాద్ ఎం ఆర్ సి లక్ష్మయ్య కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు భద్రత మరియు రక్షణ దృశ్య కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఖ్రూా గ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తూ క్యూలైన్లు, లడ్డు కౌంటర్ ,ఎగ్జ్రూ ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం, శివాజీ గోపురం, పార్కింగ్ ప్రదేశాలు, ఆలయపరిసర ప్రాంతాలలో పర్యటించి పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం కమాండ్ కంట్రోల్ నుండి భద్రతను పర్యవేక్షిస్తూ మీడియాకు వివరాలు వెల్లడించడం జరిగింది.

## త్రికోటేశ్వరుని సేవలో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు





**చిలకలూరిపేట ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ లో వేంచేసి ఉన్న త్రికోటేశ్వర స్వామి వారిని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పవిత్ర పర్వదినాన అత్యంత శక్తివంతమైన పరమశివుని దర్శనం, ఆశీస్సులు స్వీకరించటం మనసు భక్తి భావాన పరశించిందని, ఆ స్వామి వారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఏడాది భక్తులకు వీలుగా ఆన్ లైన్ లో టికెట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు, అలాగే ఎక్కడికక్కడ పటిష్టంగా సదుపాయాలు కల్పించెందుకు అధికారులు నిమగ్నమై ఉన్నారు. ఈ సందర్భంగా దర్శనానికి వచ్చిన కొందరు భక్తులను కలుసుకున్నారు. కొండకు వచ్చే ప్రజలు తగు జాగ్రత్తలు వహిస్తూ, నిబద్ధతతో స్వామి వారిని దర్శించుకుని, ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో క్షేమంగా నిర్వహించుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దా డులను అరికట్టాలి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ .రామకొండ వెంకటేష్.దళిత రాష్ట్ర నాయకులు పందికొన వెంకటేష్ పిలుపు



**పత్తికొండ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో దళితులపై జరుగు తున్న దాడులను అరికట్టాలని ఫిబ్రవ రి18వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో చలో విజయవాడకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేష్ , దళిత రాష్ట్ర నాయకులు పందికోన వెం కటేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బురుజుల పులికొండలు పిలుపునిచ్చా రు ఆదివారం పత్తికొండ పట్టణంలో స్థా నిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వ ర్యంలో నిర్వహించి ఎంఆర్పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేశు,దళిత రాష్ట్ర నాయకులు పందికోన వెంకటేశ్వ ర్లు జిల్లా అధ్యక్షులు బురుజుల పులికొం డలు మాట్లాడుతూ.రాష్ట్రంలో రోజు రో జుకు దళితులపై జరుగుతున్న దాడుల లో భాగంగా జనవరి 31వ తేదీ తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ టి ఎం రమేష్ ను అదే గ్రామానికి చెందిన కొంతమంది దుండగులు కాపు కాచి దారుణంగా హత్య చేయడం సిగ్గు చేటని అన్నారు అంతేకాకుండా జిల్లాలో దళితులపైన దాడులు పెట్టిరేగి పోయా యి అని మండిపడ్డారు.ఫిబ్రవరి 18వ తేదీన విజయవాడలో జరిగే మహాధ ర్నాకు జిల్లా నుండి దళితులంతా పెద్ద హెత్తున పాల్గొని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బొంతల నరసింహు లు,ముత్యాల ప్రసాద్.చిన్న ఎల్లప్ప,న రసింహ,రామాంజనేయులు,జెగ్గుల రా జేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలిఘట్టం ఉత్తర వాహిని లో హారతి ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్న దంపతులు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో గల బలిఘట్టం ఉత్తర వాహిని వద్ద మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి అమ్మ చేతుల మీదుగా గంగానది తీరాన హారతి కార్యక్రమాన్ని అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వేద పండితులచే పూజలు నిర్వహించి భక్తులు సమక్షంలో హారతి కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఆధ్యాత్మిక బాటలో నడిపించాలని మన హిందూ ఆచారాలను ప్రతి ఒక్కరు అలవర్చుకొని పరమశివుని ఆశీస్సులు అందరూ పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూర్య చంద్ర నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ బాబు నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

## గోవాడ బాల కోటేశ్వర స్వామి ని దర్శించుకున్న రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి.ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** సర్వేశ్వరుని యొక్క ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని రాష్ట్ర రిజిస్ట్రేషన్ మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామివారికి మంత్రి అనగాని పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అనుపమ ఆధ్వర్యంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వేదమంత్రాలు, పూర్ణకుంభంతో ఆలయ పురోహితులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అనగాని మాట్లాడుతూ సదాశివుని యొక్క ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ మత్తి భాస్కరరావు,మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, చేనేత సంఘ నాయకులు దివి రాంబాబు, పూషడుపు కుమారస్వామి, సొంటి సుబ్బయ్య, వంగర చక్రవర్తి, దివి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో వున్న శివాలయాలు భక్తుల శివనామస్మరణతో కిటకిట లాడాయి. ఆదివారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని చుంచు ఎర్రగుడి, లక్కసాగరం, కంబాలపాడు తదితర గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చుంచుఎర్రగుడి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తహసిల్దార్ రాజేష్ తన కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసిల్దార్ రాజేష్ కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు టిడిపి నాయకులు ప్రకాష్ గౌడ్,శేఖర్ గౌడ్, ఆలయపూజారులు తదితరులు స్వాగతం పలికి ఆలయంలో పూజలు చేయించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని భక్తులు ఆలయాల్లో పలు సాంస్కృతిక, భజన కార్యక్రమాలు చేపట్టారు.

## విద్యే వారికి భవిష్యత్తు..!! విద్యే వారి విముక్తి మార్గం...!! నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి



**నందికొట్కూరు ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి చేసిన పాదయాత్రలో నల్లమల అడవులులో ప్రయాణిస్తూ అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలను కలవడం జరిగింది.వారి జీవితాలు సాదాసీదాగా ఉన్నా వారి కళ్లలో కనిపించిన ఆశ మాత్రం గొప్పది.విద్యే వారికి భవిష్యత్తు విద్యే వారి విముక్తి మార్గం అని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.చెంచు గిరిజనుల సంక్షేమం,వారి పిల్లల విద్యాభివృద్ధి నా జీవిత లక్ష్యాల్లో ఒక ప్రధాన బాధ్యతగా నిలుస్తుంది.వారి సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు .శ్రీశైలంకు సాగిన ఈ పాదయాత్ర ఒక ఆధ్యాత్మిక ప్రయాణమే కాదు.సమాజ బాధ్యతను గుర్తు చేసిన ప్రయాణం.అని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలిగితే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్




**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: చెరుకుపల్లి ,ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి ఆలయాలను సందర్శించే భక్తులకు ఆయా దేవస్థానాలు పరిధిలో అవసరాలు ఏర్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ గోవాడ బాల కోటేశ్వర స్వామి తిరుణాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిధిలో ఏర్పాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్యూ లైన్లు, ప్రసాదాల నాణ్యత ,భక్తులకు మంచినీరు ,వైద్య సౌకర్యాలను పరిశీలించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని వారికి ఎక్కడ ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు ద్వారా నిఘాను ఎప్పటికప్పుడు వీక్షించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి ,అసిస్టెంట్ కమిషనర్ వి అనుపమ, ఈవో వర్మ, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# సత్యదేవమందిరంలో ఘనంగా శివరాత్రి వేడుకలు



**కాకినాడ ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్) :**స్థానిక గోడారిగుంట జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం సత్యదేవ మందిర ప్రాంగణంలో ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఉమా సాంబశివ లింగానికి 11 ద్రవ్యాలతో అభిషేకము, పంచామృతాభిషేకము ,నారికేలా అభిషేకము, భస్మాభిషేకము లు విశేషంగా నిర్వహించారు. కాకినాడ మధ్వసభకమిటీ కార్యదర్శి రాచూరి శేషగిరిరావు మాట్లాడుతూ గురువుల అనుగ్రహంతో మధ్వ సంప్రదాయంలో క్రమం తప్పకుండా విశేష ఉత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తూ మధ్వ గృహస్థులందరినీ భాగస్వామ్యం చేస్తున్నారని ధన్యవాదాలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మహాశివరాత్రి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడమే కాక మధ్వ సంప్రదాయ రీతిలో పూజాది కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని తెలుసుకోవడానికి ఎంతో దోహద పడిందని రాచూరి శేషగిరిరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ పంచామృత అభిషేకాల లో వినియెతగించే ద్రవ్యాల వల్ల లభించే పుణ్య ఫలితాలను విశేషంగా వివరించారు .చెరుకు రసం, ద్రాక్ష, ఆపిల్ ఇలా 11 పదార్థాల రసాలతో శివునికి అభిషేకం చేయడం ద్వారా లభించే పుణ్య ఫలితాలను విపులీకరించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీమతి మనోజ్ఞ మనోహర్ మహా దేవునిపై రచించిన దాసరి కీర్తనలను ఆలపించారు. జాగీర్దార్ ప్రేమ్ కుమార్ దంపతులు, నందగిరి ప్రవీణ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా బచ్చలి శ్రీనివాసరావు, బచ్చలి ప్రసన్న దంపతులు తమ తల్లి శ్రీమతి వెంకట రమణమ్మ జ్ఞాపకార్థం ప్రత్యేకంగా గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీమతి గోపిక ప్రసాద్, బాలు, పన్యాల బుజ్జి, పిల్లి శ్రీనివాసరావు, మేస్త్రి వెంకటేశ్వరరావు తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# అనంత కోటి భక్తుల నడుమ దివ్య కళ్యాణం

## శివనామ స్వరాలతో మారుమ్రోగిన బ్రహ్మగుండం క్షేత్రం

## భక్తి, శ్రద్ధ, వైభవం కలిసిన ఆధ్యాత్మిక మహోత్సవం బ్రహ్మగుండం.









**కర్నూలు ప్రతినిధి, వెల్దుర్తి, ఫిబ్రవరి 15 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో రామలకోట రహదారి ప్రక్కన వెలసిన ప్రాచీన శైవక్షేత్రం శ్రీ కామేశ్వర సహిత బ్రహ్మగుండేశ్వర స్వామి ఆలయం లో స్వామి-- అమ్మవార్ల దివ్య కళ్యాణోత్సవం భక్తి పారవశ్యంతో, అపూర్వ వైభవంతో ఘనంగా నిర్వహించబడింది. అనంత కోటి భక్తజనాల సాక్షిగా జరిగిన ఈ మహోత్సవం బ్రహ్మగుండం చరిత్రలో మరో సువర్ణ అధ్యాయంగా నిలిచింది. సోమవారం మధ్యాహ్నం 12:45 గంటలకు వేదఘోషాల మధ్య, మంగళ వాద్యాల నినాదాల నడుమ అర్చకులు శివయ్య ఆధ్వర్యంలో స్వామివారికి, అమ్మవారికి శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. "హర హర మహాదేవ", "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. శివనామ స్మరణతో భక్తులు భక్తి సముద్రంలో మునిగిపోయారు. రాత్రి జాగరణలో భాగంగా భక్తులు కంటికి కునుకు లో క ం డా శివారాధనలో పాల్గొని తమ భక్తి పరాకాష్టను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా దీపాల కాంతులతో ప్రకాశిస్తూ, పుష్పాల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. వెల్దుర్తి పట్టణానికి చెందిన గ్రామ పెద్దలు, ప్రముఖులు పాల్గొని ఉత్సవాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఆలయ ఈవో రామాంజనేయులు నిర్ణయించిన సమయానికి కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇన్‌చార్జి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. జాగరణ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉచిత నాటక ప్రదర్శనలు నిర్వహించగా, భక్తులకు అల్పాహార విందులు, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తి, భవ్యం, భక్తజనసంద్రం ఈ మూడు కలిసిన ఈ దివ్య కళ్యాణం బ్రహ్మగుండం క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కాంతులతో అలంకరించింది.

# మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

**సేవలకు సబ్‌స్క్రిప్షన్**

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %మీ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

**విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:**

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

# మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**1930 సంఖ్య ఏమిటి?**

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.


**1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?**

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %వ్యూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

**ఏ సమాచారం ఇవ్వాలి?**

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

# ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.